

నవతెలంగాణ
మెదక్
సోమవారం | 24 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

నలుగురు ఎంపీలున్నా.. నాలుగు పైసలు తేలే!

- ఉత్తర తెలంగాణ ప్రాజెక్టుల్లో ఏ ఒక్కదానికీ నిధులు సాధించలే..
- ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ఆ అసమర్థతను సమర్థించినట్టే!
- శ్రామిక వర్గంపై పెరిగిన బీజేపీ మతోన్మాద పాలకుల దాడులు
- ఈ ఎన్నికలు సహా వచ్చే స్థానిక సంస్థల్లోనూ ఆ పార్టీని నిలువరించాలి
- అందుకు పట్టభద్రుల ఎమ్మెల్సీలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, బండారు రవికుమార్

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో ఉత్తర తెలంగాణాలోనే నలుగురు ఎంపీలు, 8మంది ఎమ్మెల్యేలు ఉన్నా.. కనీసం ఈ ప్రాంతంలోని పెండింగ్ ప్రాజెక్టుల కోసంగానీ, కొత్త పరిశ్రమలకు అవకాశం ఉన్న చోటగానీ, ఇదివరకే హామీలిచ్చిన వాటికిగానీ నాలుగు పైసలు తేలేకపోయారు. గత ఐదేండ్లలోనూ ఆ ఎంపీలే ఉన్నా.. ఈ ప్రాంతానికి గుండు సున్నానే తెచ్చారు. ఎంత సేపు మతోన్మాద చర్యలతో ప్రజల మనోభావాలతో ఓట్లు గొల్లగొడుతూ ప్రజాభివృద్ధికి పాటుపడని ఈ పార్టీని రాబోయే ఏ ఎన్నికల్లో ఆదరించినా.. వారి అసమర్ధతతను సమర్థించినట్టే అవుతుంది. పైగా శ్రామికవర్గంపైనే దాడులు చేస్తూ వారి కష్టాన్ని దోచుకునేలానే పాలిస్తున్న వారిని నిలువరించాల్సిందే!' అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, బండారు రవికుమార్ అన్నారు. ఈనెల 27న జరగబోయే ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించేందుకు కాంగ్రెస్ అభ్యర్థి వుట్కూరి నరేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని పిలుపునిచ్చారు. అందుకుగాను ఈ స్థానం పరిధిలోని 13 జిల్లాల పార్టీ కార్యదర్శులతో కలిసి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాద బీజేపీని ఓడించగల శక్తి ఉన్న కాంగ్రెస్ అభ్యర్థినే గెలిపించాలని పిలుపునిచ్చారు. ఉత్తరతెలంగాణలోనే ఆదిలాబాద్‌లో సిమెంట్ పరిశ్రమ మొదలు సీసీఐకి కేంద్రం నుంచి ఇక్కడి బీజేపీ ఎంపీలు రూపాయి తేలేకపోయారని అన్నారు. నిజామాబాద్‌లో పసుపుబోర్డు పేరుతో ఐదేండ్లు ఎంపీగా చేసిన అరవింద్, ఇప్పుడు మళ్లీ గెలిచి బోర్డు తెచ్చినట్టు ప్రకటించారని అన్నారు. ప్రకటించిన పసుపు బోర్డుకు మొన్నటి కేంద్ర బడ్జెట్‌లో రూపాయి కేటాయించలేకపోయారని వివరించారు. ఆదిలాబాద్ టూ బీదర్ రైల్వేలైన్, ఉత్తర, దక్షిన భారతదేశాలను కలిపే కాజీపేటలో అదనపు రైల్వేలైన్, ఈ ప్రాంతంలో పెద్దఎత్తున బీడీ పరిశ్రమపై ఆధారపడిన కార్మికుల సంక్షేమం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ప్రాజెక్టుల కోసం కొట్లాడకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇవేగాక కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ సైతం కనీసం ఒక్క సైనిక్ స్కూల్‌గానీ, నవోదయ పాఠశాలగానీ తేలేకపోయారన్నారు. మెదక్ బీజేపీ ఎంపీగా ఉన్న రఘునందన్‌రావు సైతం ఆ ప్రాంత అభివృద్ధికి కనీసం ప్రయత్నం చేయడం లేదన్నారు. పక్కరాష్ట్రంలో మిర్చి రైతుల కోసం ఎన్‌డీఏ ప్రభుత్వంలోని అక్కడి సీఎం చంద్రబాబునాయుడు కేంద్రంతో మాట్లాడుతుంటే ఇక్కడి బీజేపీ ఎంపీలకు తెలంగాణ మిర్చి రైతులు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు.



కనీసం పక్క రాష్ట్రాన్ని చూసి అయినా సోయి లేదా?అంటూ ఘాటుగా విమర్శించారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఈ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచిన బీజేపీని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఆదరిస్తే మాత్రం వారి అసమర్థతను సమర్థించినవాళ్లమే అవుతామని అన్నారు. దానికితోడు మతోన్మాద రాజకీయాలకు మరింత బీజం వేసినవాళ్ల అవుతామని చెప్పుకొచ్చారు. ఈ పార్టీని నిలువరించేందుకు ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే బుద్ధిచెప్పాలని, అందుకు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న వి.నరేందర్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ నిర్ణయాన్ని పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలోనే చేశామని, పార్టీ నిర్ణయం మేరకు తాము ప్రకటిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో కరీంనగర్, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల,జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

కార్మిక ప్రజా వ్యతిరేక బడ్జెట్

- సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా సెమినార్
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, ప్రజావ్యతిరేక బడ్జెట్ అని, బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా బడ్జెట్ రూపొందించారని, ఈ విధానాల వలన కార్మికుల, రైతుల, కూలీల సాధారణ ప్రజానీకంపై మోయలేని భారాలు పడతాయని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ అన్నారు. కేంద్ర బడ్జెట్ కార్మికుల, కర్షకులపై ప్రభావం అనే అంశంపై సీఐటీయూ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా సెమినార్ కార్మిక కర్షక భవన్ సిద్దిపేటలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో బిజెపి ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక వైఖరి మరోసారి వెల్లడైందన్నారు. దేశంలో సామాన్య ప్రజలపై భారాలను మోపుతూ, కార్పొరేట్ సంస్థలకు వూడిగం చేసే మోడీ సర్కార్ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను ప్రజలంతా నిరసించాలని పిలుపునిచ్చారు. బడ్జెట్ లోటును పూడ్చుకునేందుకు ప్రభుత్వ రంగ సంస్థల్లోని రూ.47 వేల కోట్ల విలువచేసే వాటాలను విక్రయించాలని ప్రతిపాదించారన్నారు. ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా కార్పోరేట్ మయం చేసే విధంగా బడ్జెట్ లోటును పూడ్చుకునే పేరుతో ప్రైవేటీకరణకు తెరలేపారని ఆందోళన వ్యక్తం చేశారు. బీమా రంగంలో 74 శాతం నుండి 100 శాతం వరకు విదేశీ పెట్టుబడులను అనుమతిస్తూ దేశీయ బీమారంగాన్ని ప్రమాదంలో పడేశారన్నారు.వ్యవసాయ రంగం బడ్జెట్ అంటూనే మోడీ ప్రభుత్వం గతంలో కంటే వ్యవసాయ రంగానికి పదివేల కోట్లు తగ్గించారన్నారు. ఎరువుల సబ్సిడీకి రూ.11 వేల కోట్లు తగ్గించారని, పెండింగ్ ప్రాజెక్టుల కోసం ఏమాత్రం నిధులు కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రోజు రోజుకు పెరిగిపోతున్న పేదరికం

పేరుకు దేశం వెలిగిపోతుందని చెప్పడం తప్ప రోజురోజుకు పేదరికం పెరిగిపోతుందని, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేదలపై భారాలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా కుట్రలు చేస్తున్నారన్నారు. విద్య వైద్య రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. బడ్జెట్ ను ప్రజలకు అనుకూలంగా సవరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకులు నక్కల యాదవ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావోలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సెమినార్‌లో సిఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు గోడ్డుబర్ల భాస్కర్, చల్లారపు తిరుపతిరెడ్డి, తాడూరి రవీందర్, నాచగోని వేణుగోపాల్, మూడోజు కనక చారి, సంధింటి రంగారెడ్డి, మామిడాల కనకయ్య, గొర్రె శ్రీనివాస్, లింగంపేట ఎల్లయ్య, ఆముదాల నర్సిరెడ్డి, గుండ్ర రవీందర్, ఆరుట్ల రవీందర్, రేపాక కుమార్, ప్రభాకర్, అంజయ్య, సుమన్, దాసరి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమం సీఐటీయూతోనే సాధ్యం

యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు

నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్మికుల కష్టసుఖాల్లో పాలుపంచుకునే సీఐటీయూతోనే కార్మికుల సంక్షేమం సాధ్యమని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. పటాన్‌చెరు పట్టణం లోని శ్రామిక్ భవన్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలోఐఎన్‌టీ యూసీ, బీఎంఎస్ కార్మిక సంఘాల నుంచి పలువురు కార్మికులు సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా చుక్కా రాములు మాట్లాడుతూ.. కార్మికుల పక్షాన నిలబడుతూ వారి యోగక్షేమాల్లో సీఐటీయూ పాలుపంచుకుంటుందన్నారు. సీఐటీయూతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకం కార్మికులలో ఉందన్నారు. జిల్లాలలో పలు పరిశ్రమల్లో చారిత్రత్మక వేతన ఒప్పందలు చేసిన చరిత్ర సీఐటీయూదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కే రాజయ్య,వజిద్ అలీ,యూనియన్, జనరల్ సెక్రెటరీ వీఎస్ రాజు, యూనియన్ నాయకులు తలారి శ్రీనివాస్, నాగప్రసాద్ ,బిలాల్ , మహేశ్వర్ రెడ్డి, సోమన్న తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో నరేందర్‌రెడ్డిని గెలిపించాలి

మతోన్మాద బీజేపీ అభ్యర్థిని ఓడించాలి

సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి

మెదక్ నిజామాబాదు, కరీంనగర్ అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్‌భవన్‌లో పార్టీ జిల్లా కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి జి. జయరాజు మాట్లాడుతూ.. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతిస్తుందన్నారు. పట్టభద్రులు కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపుని స్తున్నదన్నారు. మతోన్మాద బీజేపీని ఓడించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్, కే.రాజయ్య, బి.మల్లేశం, బి. రామచందర్, జి. సాయిలు, ఎం. నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులు వి. ప్రవీణ్ కుమార్, బి. నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



అశోక్ కుమార్‌ను ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలి

నవతెలంగాణ-జహీరాబాద్



ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు వై.అశోక్ కుమార్‌ను కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి గెలిపించాలని కోరుతూ ఆదివారం జహీరాబాద్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు బి.కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్ని కాపాడుకోవడానికి నూతన విద్యా విధానం 2020నీ రద్దు చేసి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఉపాధ్యాయుల ఓట్లను డబ్బులతో బేరం వేయడానికి వచ్చిన వ్యాపారులను ఓడించి ఉద్యమ నాయకుడైన వై .అశోక్ కుమార్‌ను గెలిపించుకొని ఉపాధ్యాయులు ఉద్యమాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇతర ఎమ్మెల్సీ పదవులు ఉన్నప్పటికి కూడా ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి రాజకీయ పార్టీలు అభ్యర్థిని పోటీలో పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. బయట ఉన్న ధన రాజకీయాలను ఉపాధ్యాయ రంగంలోకి తీసుకురావడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు ముక్తకంఠంతో తమ ఓటు ద్వారా డబ్బు రాజకీయాలకు సమాధానం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞాన మంజరి, టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్‌లు రామచందర్ భీమ్ వంశీ,నాగేశ్వరరావు, జీవన్ రావు, గీతామాలిని, హీరాలాల్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుభాన్ సింగ్, ఎమ్మెల్సీ జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఎం.సోమశేఖర్, కో కన్వీనర్ బి.సాయిలు, టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షులు కే.అశోక్ ఎస్సీ ఎస్టీయూఎస్ జిల్లా అధ్యక్షులు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏ ఒక్క ఓటు మిస్ కావద్దు..!

- -పట్టభద్రుల ఎన్నికల్లో మెజారిటీ చూపాలి
- -కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి
- -ఏఐసీసీ కార్యదర్శి పి.విశ్వనాథన్
- -రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామాల వారిగా పట్టభద్రుల ఓట్లు ఎన్ని ఉన్నాయో అందరినీ కలిసి ఏ ఒక్క ఓటు మిస్ కాకుండా వాళ్లందరినీ వ్యక్తిగతంగా కలిసి ఓటు వేయించేలా అందరూ కష్టపడాలని ఏఐసీసీ కార్యదర్శి పి.విశ్వనాథన్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన నియోజకవర్గంలోని 7 మండలాల అధ్యక్షులు, గ్రామాల అధ్యక్షులు ఇతర ముఖ్య నేతలు, పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పొరపాటున ఆ ఓటు వేరే పార్టీకి పడితే ఆ గ్రామంలో మనం నష్టపోతామని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో హుస్నాబాద్ నుంచి మంచి మెజారిటీ వచ్చిందన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో మన నియోజకవర్గం నుంచి మంచి మెజారిటీ రావాలని పేర్కొన్నారు. పట్టబద్రులు ఓట్లు వేసేటప్పుడు మన అభ్యర్థి సీరియల్ నెంబర్ 2 పక్కన 1 నెంబర్ వేయాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలవాల్సిందేనని హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురాల్సిందే అన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రియాజ్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మెన్ లింగమూర్తి, కాంగ్రెస్ పార్టీ నేత బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సింగిల్ విండో చైర్మెన్ శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కలుషితమవుతున్న మిషన్ భగీరథ నీరు



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మేళాసంఘం గ్రామ చౌరస్తా సమీపంలో ఆరు నెలల క్రితం మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ పగిలి నీరు వృధాగా పోతున్నది. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో.. నీరు అక్కడే నిలుస్తున్నది. దాంతో ఆ మురుగునీటితో భగీరథ నీరు కూడా కలుషితమవుతున్నదని స్థానికులు మండిపడుతున్నారు. కలుషిత నీటితో ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశమున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క వేసవికాలం ప్రారంభమయిందని.. ఇలాగే నీరు వృథా అయితే చాలా గ్రామాలు నీటి ఎద్దడి ఎదుర్కోవల్సి వస్తుందని ప్రజలు భయపడుతున్నారు. వృథాగా పోతున్న ఈ నీరు.. చౌరస్తా సమీపంలో కాలువల గుండా పారుతూ మొత్తం గుంటలను తలపిస్తున్నది. దాంతో మేళాసంఘం గ్రామానికి వెళ్లే వాహనదారులు పలుమార్లు ఈ బురద కుంటల్లో ఇరుక్కుపోయి ఇబ్బందులు పడ్డారు. మిషన్ భగీరథ అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే లీకేజీకి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతుం

అంగన్వాడీల జంగ్ సైరన్..

- రెండు నెలలుగా అందని జీతాలు
- బ్యాంకు పేరు మారడంతో ప్రతీయేడు ఇదే సమస్య
- పట్టించుకోని అధికారులు
- నేడు వేతనాలు జమకాకపోతే.. ఇక ఉద్యమ బాటే
- స్పష్టం చేసిన జహీరాబాద్ అంగన్వాడీ సిబ్బంది

నవతెలంగాణ-జహీరాబాద్

స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత జహీరాబాద్ అంగన్వాడీ సిబ్బందికి వింత సమస్య ఎదురైంది. ఏపీజీవీ బ్యాంకు పేరు మారడంతో.. ప్రతీ యేడు కొన్ని నెలలు వేతనాలు జమకాక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. బ్యాంకు పేరుతో పాటు ఐఎఫ్ఎస్సీ కోడ్ కూడా మారడంతో సమస్య అలాగే కొనసాగుతుంది. రాష్ట్రం మొత్తం అంగన్వాడీ సిబ్బందికి వేతనాలు పడుతుంటే.. తమకు మాత్రం ఇలా రెండు నెలలుగా వేత నాలు రాకపోవడంతో కుటుంబ పోషణ కూడా భారంగా మారు తున్నదని జహీరాబాద్ అంగన్వాడీ సిబ్బంది వాపోతున్నారు. ఈ సమ స్య గురించి ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టిం చుకోవడం లేదని.. ఒకవేళ నేడు(సోమవారం) వేతనాలు జమకాకపోతే ఉద్యమ బాట తప్పదని హెచ్చరిస్తున్నారు.

జహీరాబాద్ ప్రాజెక్టు పరిధిలో మొత్తం 392 సెంటర్లు ఉన్నాయి. ఇందులో 380 మంది అంగన్వాడీ టీచర్లు 32 మంది అంగన్వాడి హెల్పర్లు ఉన్నారు. ప్రతీ అంగన్వాడి టీచర్‌కు నెలకు రూ.13,650, ఆయాలకు రూ.7800వేతనాలు వస్తున్నాయి. ఈ చాలీచాలని వేతనా లతో కష్టంగా కుటుంబ పోషణ వెళ్లదీస్తుంటే.. రెండు నెలలుగా జీతాలు రాకపోవడం పస్తులుండాల్సి వస్తోందని అంగన్వాడీ సిబ్బంది వాపోతున్నారు. తమ పిల్లల పాఠశాలల ఫీజులు, ఇంటి అద్దెలు, కూరగాయల డబ్బులు చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగేండ్లుగా తమ శాఖలోని వివిధ రంగాలకు చెందిన అధికారులకు ఎన్నో వినతులు ఇచ్చినా.. అధికా రులు మారుతున్నారే తప్పా.. సమస్యకు పరిష్కారం లభించట్లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బ్యాంకు పేరు మారడంతో సమస్య..

గతంలో అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు ఏపీజీవీబీ బ్యాంకు ద్వారా జీతాలు చెల్లించేవారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన అనంతరం ఏపీజీవీబీ బ్యాంకు నుంచి పేరు మారడంతో పాటు ఐఎఫ్ ఎస్సీ కోడ్ కూడా మారింది. దాంతో బ్యాంక్ అధికారులు అంగన్వాడి పర్యవేక్షిక ఉన్నతాధికారులు కోడ్‌లు మార్చి వారికి డబ్బులు చెల్లించాల్సి ఉంది. అయితే నేటికీ కోడు మార్చకపోవడంతో వారికి ప్రతీయేడు ఈ సమస్య వస్తూనే ఉంది. ఉద్యమం చేపట్టినప్పుడల్లా సమస్యను పరిష్కారిస్తామని హామీలు ఇస్తూ దాటవేస్తున్నారే తప్పా.. సమస్యను పరిష్కరించడం లేదని అంగన్వాడీ సిబ్బంది వాపోతున్నారు.



ఇదే విషయమై అంగన్వాడీ వెల్ఫేర్ జిల్లా అధికారి లలితా కుమా రిని వివరణ కోరగా.. జహీరాబాద్ ఒక్క సెంటర్‌లోనే ఈ సమస్య ఉందన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్య పరిష్కరిస్తామని అంగన్వాడీ సంఘాల నాయకులకు తెలియపరిచామన్నారు. గతంలో ఏపీజీవీబీ బ్యాంకులో రుణాలు తీసుకున్న అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు ఆ అకౌంట్లను క్లోజ్ చేస్తే కానీ ఇతర బ్యాంకులు అకౌంట్లు తీయడం లేదన్నారు. ప్రస్తుతం అంగన్వాడి సెంటర్లకు సంబంధించిన అకౌంట్లను ఎస్బిఐ బ్యాంకులో తీయాలని తెలియపరచినట్టు చెప్పారు. ఐఎఫ్ ఎస్సీ కోడ్ సమస్యలు కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.

వెంటనే జీతాలు ఇప్పించాలి

-నాగమణి, యూనియన్ జహీరాబాద్ ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి



రెండు నెలలుగా వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నాం. ప్రతి నెలా వేతనాలు ఇవ్వాలి. వచ్చే తక్కువ వేతనం కూడా సరైన సమయానికి రాకపోవడంతో నానా అవస్థలు పడుతున్నాం. తక్షణమే వేతనాలు ఇప్పించాలి.

స్పందించకుంటే ఆందోళన తప్పదు

- ఎస్.మహిపాల్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి



రాష్ట్రం మొత్తం అంగన్వాడీలకు వేతనాలు వచ్చినా.. జహీరాబాద్ ప్రాజెక్టులో డిసెంబర్, జనవరి నెలల వేతనాలు మాత్రం ఇప్పటి వరకూ రాలేదు. ప్రతీయేడు ఇలాగే ఒకటి లేదా రెండు నెలలు వేతనాలు రావటంలో ఆలస్యం జరుగుతుంది. ఆందోళన చేస్తే తప్పా జీతా లు వచ్చే పరిస్థితి లేదు. రెండ్రోజుల్లో పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.నేడు ఒకవేళ వేతనాలు జమకాకపోతే.. ఉద్యమం తప్పదు.

కుటుంబ పోషణ భారంగా మారింది

- గౌరమ్మ, అంగన్వాడీ టీచర్



కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. రెండునెలలుగా వేతనాలు రాక నానా అవస్థలు పడుతున్నాం. వెంటనే వేతనాలు ఇప్పించాలి.

స్టాండింగ్ కమిటీ మెంబర్ పుష్పకు ఘన సన్మానం



నవతెలంగాణ-రామచంద్రాపురం

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్గా ఎన్నికైన రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్ ను ఆదివారం పలువురు ఘనంగా సన్మానించారు. పీఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామ చంద్రాపురం పట్టణంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో రామచంద్రాపురం డివిజన్ మరియు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వివిధ కాలనీల కార్యవర్గ సభ్యులు, కురుమ సంఘం సభ్యులు, అభిమానులు కార్పొరేటర్ పుష్ప నాగేష్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్ప మాట్లాడుతూ.. తన మీద నమ్మకంతో స్టాండింగ్ కమిటీ మెంబర్గా కాంగ్రెస్ అధిష్టానం నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి సహాయ సహకారాలతో రామచంద్రాపురం ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుసా నన్నారు. తనను సత్కరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

నిరుద్యోగుల మద్దతు అల్ఫోర్స్ కే..



నవతెలంగాణ-సంగారెడ్డి

జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో నిరుద్యోగుల మొదటి ప్రాధాన్యత అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కే ఉంటుందని నిరుద్యోగ రాష్ట్ర నాయకులు జోగినాథ్ యాదవ్, బాలసాయి హరిప్రసాద్లు తెలిపారు. ఓయూ జేఏసీ నాయకులతో కలిసి సంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయం వద్ద ఆదివారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయంలో నిరుద్యోగుల పరిస్థితి దారుణంగా ఉందని,పేపర్ లీకేజీలు,ప్యాకేజీలు జరిగాయని, మార్కెట్లో పరీక్ష పత్రలను జిరాక్స్ల రూపంలో దొరికేవని ఆరోపించారు. వదుల సంఖ్యలో నిరుద్యోగుల ఆత్మహత్యలు జరిగాయ న్నారు. ఇప్పుడిప్పుడే నిరుద్యోగుల జీవితాలు కొంచెం గాడిన పడుతున్నాయని.. కాంగ్రెస్ సర్కార్ నిరుద్యోగుల పక్షపాతి అన్నారు. నిరుద్యోగులంతా మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో శ్రీనివాస్ యాదవ్, రమేష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, బాలకృష్ణ, తదితరుల నిరుద్యోగ నాయకులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ఉండే సేవలందిస్తా

నవతెలంగాణ-జహీరాబాద్

నాయకులరే, అభిమానులకు ఎల్ల వేళలా అందుబాటులో ఉండి సేవలం దించడమే తన లక్ష్యమని జహీరాబాద్ శాసనసభ్యులు కే.మాణిక్రావు అన్నారు.జహీరాబాద్ నియోజకవర్గంలో ఆది వారం జరిగిన పలు వివాహ శుభకార్యాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్తో కలిసి పాల్గొన్నారు. వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆత్మ చైర్మెన్ పెంటా రెడ్డి, పార్టీ జహీరాబాద్ మండ లాధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండలాధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝరసం ఘం మండలాధ్యక్షులు వెంకటేశం, ప్యాక్స్ చైర్మెన్ మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన తన్వీర్



నవతెలంగాణ-జహీరాబాద్, కోహిర్

జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ మండలం చింతల్ ఘట్ ఎక్స్ రోడ్లో టిప్పు సుల్తాన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని టీజీఐడీసీ మాజీ చైర్మెన్ తన్వీర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. వేసవి నేపథ్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ప్రతీయేడు ఈ సొసైటీ వారు చలివేంద్రాలను ఏర్పాటు చేసి పాదాచారుల, ప్రయా ణికుల దాహార్ని తీర్చేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే



నవతెలంగాణ-న్యాల్కల్

న్యాల్కల్ మండలంలోని రేజింతల్ గ్రామ సిద్ధి వినాయక ఆలయంలో గణేష్పూర్ మల్లప్ప పాటిల్ కుమారుడి వివాహ వేడుక ఆదివారం జరిగింది. ఈ వేడుకల్లో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితోపాటు బీఆర్ఎస్ మండల నాయకులు నరసింహారెడ్డి, గంగ్వార్ శ్రీనివాస్ తదితరులున్నారు.

ఘనంగా మల్లన్న జాతర



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పట్టణంలోని శ్రీనివాసనగర్ కాలనీలో కురుమ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, జాతరను తిలకిం చేందుకు నాయకులు, ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, రామచంద్రపురం, పటాన్చెరువు కార్పొరేటర్లు పుష్ప నాగేష్, మెట్టు కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, వివిధ పార్టీల నాయకులు కళ్యాణోత్సవంలో పాల్గొని దర్శించుకున్నారు.

మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు



నవతెలంగాణ-జహీరాబాద్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఝరాసంగం మండలంలోని దక్షిణ కాశీగా పేరుగాంచిన కేతకి సంగమేశ్వర దేవస్థానానికి, ఏడుపాయల వన దుర్గమ్మ మందిరానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు ఆర్టీసీ డీఎం జాకీర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాశివరాత్రి సందర్భంగా ఆర్టీసీ జహీరాబాద్ డిపో నుంచి ఝరాసంఘం మండల కేంద్రంలోని కేతకి సంగమేశ్వర దేవస్థానానికి, ఏడుపాయల వనదుర్గ మాత దేవాలయానికి ఈనెల 25 నుంచి 28 వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. జహీరాబాద్ బస్ స్టేషన్ నుంచి ఝరాసంఘం ఆలయానికి ఉదయం 06:00 గంటల నుంచి ప్రతీ 15 నిమిషాలకు ఒక బస్సు, ఏడుపాయల వన దుర్గ భవాని మాత టెంపుల్ కు ప్రతీ 30 నిమిషాలకు ఒక బస్సు చొప్పున మొత్తం 20 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు తెలిపారు. ప్రత్యేక బస్సులు ప్రత్యేక చార్జితో నడుస్తాయని.. ఆ ప్రత్యేక బస్సుల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు జీరో టికెట్ సౌకర్యం కూడా ఉంటుందన్నారు. శ్రీశైలానికి ప్రతీ రోజూ ఉదయం 7:50 నిమిషాలకు డీలక్స్ బస్సు ఉంటుందని.. ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని బస్సులు నడిపేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భక్తులు అందరూ సురక్షితంగా ఆర్టీసీ బస్సు ల్లోనే ప్రయాణించాలని, ప్రత్యేక బస్సులను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు



నవతెలంగాణ-మనూర్

మండలంలోని మైకోడ్ గ్రామానికి చెందిన కర్ణం కృష్ణ వివాహం ఆదివారం జరిగింది. ఈ వేడుకకు డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి, యువ నేత సాగర్ షెట్కార్, మాజీ ఎమ్మెల్యే భూపాల్రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితోపాటు నాయకులు సంగారెడ్డి, విట్టల్ రావు, బ్రహనంద రెడ్డి, మారుతీరెడ్డి పాల్గొన్నారు.

ఏవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తెమెట్టెలు పంపిణీ

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని కాసాల గ్రామానికి చెందిన చాకలి జయమ్మ, ఆముదయ్య దంపతుల కుమార్తె వివాహానికి ఏవీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అందోల్ శరత్ చంద్ర ఆదివారం పుస్తెమెట్టెలు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ పూర్వీకుల జ్ఞాప కార్థం పుస్తెమెట్టెలు పంపిణీ చేశామన్నారు. గ్రామాల్లో అనేక సామాజిక కార్యక్ర మాలు చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సురేందర్ గౌడ్, సాకలి బాగయ్య, ఆశయ్య,అందోల్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి

నవతెలంగాణ-న్యాల్కల్

పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీ కార్య కర్తలు, నాయకులు కలిసి కలిసికట్టుగా పని చేయాలని మాజీ ఎంపీ బీబీ పాటి ల్ అన్నారు. ఆదివారం సిద్ధి వినాయక ఆలయాన్ని దర్శించి.. పార్టీ నాయకుల తో కాసేపు ఎన్నికలపై ముచ్చటించారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని.. పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలన్నారు.

ప్రశాంతంగా ముగిసిన వీటీజీసెట్ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని బుదేర చౌరస్తాలోని గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం వీటీజీసెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా, ముగిసిందని కళాశాల ప్రిన్సిపల్ బోళ్ళ మాధవి తెలిపారు. పరీక్షకు 261 మంది విద్యార్థులకు గాను 245 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. పరీక్ష ప్రశాంతంగా జరగడానికి సహకరించిన పోలీస్ వారికి విద్యార్థి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

పట్టభద్రుల ఎన్నికల్లో అంజిరెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-న్యాల్కల్

పట్టభద్రుల ఎన్నికల్లో కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, ఉమ్మడి మెదక్ జిల్లా పట్టభద్రుల బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డిని మొదటి ప్రాధాన్యతా ఓటుతో గెలిపించాలని బీజేపీ మండలాధ్యక్షుడు మల్లేష్ అన్నారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడా రు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ పాటిల్, గోపాల్ రెడ్డి, ఓంకార్ తదితరులున్నారు.

ప్రమాదవశాత్తు సంపులో పడి మృతి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

గడ్డపోతారం గ్రామంలోల నివాసముంటున్న ఒడిషా రాష్ట్రానికి చెందిన బిజూ ఖర్సెల్ (22) తన రూం ముందు ఉన్న వాటర్ సంపులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. మృతుని తండ్రి యగు థబీర్ ఖర్సెల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ రవిందర్రెడ్డి తెలిపారు.

ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా
బీఆర్ఎస్ ప్రణాళికలు



- జహీరాబాద్ నియోజకవర్గం నుంచే ఉద్యమం ప్రారంభించేందుకు సన్నద్ధం
- ఎన్నికల కోడ్ ఉన్నా.. పాదయాత్రకు అనుమతి కోసం మాజీ మంత్రి దరఖాస్తు
- అనుమతి ఇవ్వని అధికారులు

నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. ముందే ప్రకటించిన మాదిరిగా అధికార పార్టీపై ఒత్తిడి పెం చేందుకు సన్నద్ధం అవుతున్నట్టు తెలుస్తోంది. శాసనసభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు లభించకపోవడంతో ఓటమి చవి చూసిన కేసీఆర్.. ప్రతిపక్ష హెూదా లో ప్రధాన పాత్ర పోషిస్తూ అధికార పార్టీకి సలహాలు, సూచనలు చేస్తామని ప్రకటించి ఒక ఏడాది గడువు ఇచ్చారు. ఇప్పటికే ఏడాది పైబడడంతో నియోజకవర్గాల వారీగా తమ ప్రభుత్వ హ యాంలో మంజూరు చేసిన సంక్షేమ పథకాలు వాటి అమ లు, నిలిచి పోవడానికి కారణాలను తెలుసుకొని పక్కా ప్రణా ళిక ప్రకారం ఆందోళన చేపట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.

ఝరాసంగం మండలం నుంచి కేసీఆర్ ఫామ్ హౌజ్ వరకు పాదయాత్ర నిర్వహించుకుంటూ వెళ్లిన కొందరు కార్యకర్తలతో కేసీఆర్ మాట్లాడుతూ.. అధికార పార్టీపై ఆయన చేసిన కామెంట్స్ చర్చనీ యాంశంగా మారాయి. ఎక్కడైతే బసవేశ్వర, సంగమేశ్వర పథకానికి శంకుస్థాపన చేశారో అక్కడి నుంచే ప్రభుత్వంపై పోరాటం ప్రారం భించాలని కేసీఆర్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే నేటి(సోమవారం) నుంచి అక్కడి నుంచే నారాయణఖేడ్ వరకు పాద యాత్ర నిర్వహించి.. నారాయ ణఖేడ్ పట్టణంలోని బసవేశ్వరుని విగ్రహానికి మెమోరాండా న్ని అందజేసి.. అక్కడ బహిరంగ సభ నిర్వహిం చేందుకు ప్రణాళిక రూపొందించారు. మార్చి ఒకటో తేదీన ఝరాసంఘం మండలంలోని దక్షిణ కాశీగా పేరుగాంచిన కేతకి సంగమేశ్వర దేవస్థానం నుంచి పాదయాత్ర నిర్వహించి జహీరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండాన్ని అందించి అక్కడ బహిరంగ సభను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని అధికారుల వద్ద బీఆర్ఎస్ శ్రేణులు దరఖాస్తులు పెట్టుకున్నారు. కానీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధికారులు ఈ కార్యక్రమానికి అనుమతులు ఇవ్వలేదు. అయితే ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ ఇలా అనుమతుల కోసం దరఖాస్తులు చేయడం కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమే అని అధికార పార్టీ నాయకులు విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ నెక్ట్స్ వ్యూహం ఏంటని స్థానికంగా చర్చ జరుగుతోంది.

బసవ లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలో గల శ్రీరామ్ నగర్కాలనీలో శ్రీ శ్రీ శ్రీ బసవలింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శిఖర ప్రతిష్టాపన మహెూత్సవానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్రెడ్డి, మాజీ కౌన్సిలర్ వి.హన్మంత్ రెడ్డిలతో కలిసి ముఖ్య అతిథిలుగా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లారం మాజీ కౌన్సిలర్లు వి.హనుమంత్ రెడ్డి, తూపల్లి సాయికిరణ్ రెడ్డి, బీరప్ప యాదవ్,మన్నే సతీష్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, శైలజ పుండరికం, మాజీ ఎంపీటీసీ రత్నం, విజయ్ రెడ్డి, జనార్ధన్ రావు, సాయి రెడ్డి, మాజీ వార్డు మెంబర్ శారద, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజావాణి తాత్కాలికంగా రద్దు

నవతెలంగాణ-సంగారెడ్డి

అధికారులు శాసనమండలి ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉండడంతో నేడు నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు కలెక్టర్ క్రాంతి తెలిపారు. ప్రజలు గమనించి సహకరించాలన్నారు.

ఎస్జీటీల సమస్యల పరిష్కారానికే పోటీ

నవతెలంగాణ-జహీరాబాద్

ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే అర్హతను కల్పించకపోవడం ఎంతో బాధాకరమైన విషయమని ఆ సంఘం వ్యవస్థాపకులు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంకినేని మధుసూదన్రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. విద్యారం గాన్ని బ్రష్టు పట్టించేందుకు చేస్తున్న కృషిలో భాగమే ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రభుత్వాలు అణ గదొక్కుతున్నాయన్నారు. తనను గెలిపిస్తే పాత పెన్షన్ విధా నాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేస్తాన న్నారు. పాత పెండి ంగ్ బిల్లులను ఇప్పించేందుకు కృషి చేస్తా నన్నారు. ఈ కార్యక్ర మంలో సంఘం నాయకులు కాశీనాథ్ కిష్టయ్య మైపాల్రెడ్డి ప్రభాకర్షకీల్, శివశంకర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



శ్రామిక్ విజ్ఞాన కేంద్రం కృషి అభినందనీయం

ఎంఎల్ఆర్ఐటి ప్రొఫెసర్ వి.రాధికా దేవి

నవతెలంగాణ-జహీరాబాద్

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు శ్రామిక్ విజ్ఞాన కేంద్రం చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని ఎంఎల్ఆర్ఐటి ప్రొఫెసర్ వి రాధికా దేవి అన్నారు. శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం ఏర్పాటు చేసిన జాతీయ సైన్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని సృజనాత్మక వ్యక్తులుగా రూపొందాలన్నారు. జహీరాబాద్ లాంటి మారు మూల ప్రాంతంలో ఈ విధమైన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సైన్స్ అభివృద్ధికి డాక్టర్ దంపతులు చేస్తున్న కృషి ఎంతో హర్షణీయమన్నారు. ఇలాంటి కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. నిత్యజీవితంలో సైన్స్ను ఉపయోగించుకునే విధంగా అనేక చక్కటి సృజనాత్మక ప్రయోగాలను తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. కంప్యూటర్స్ నిపుణులు ఫయాజ్ మాట్లాడుతూ.. తాము చదువుకున్న రోజుల్లో ఈ విధమైన సౌకర్యాలు లేవని.. ఇలాంటి కార్యక్రమ నిర్వాహకులు కూడా లేరన్నారు. ప్రముఖ విద్యావేత్త సి.ఎ.ప్రసాద్ మాట్లాడుతూ.. చిన్న చిన్న తరగతులకు చెందిన విద్యార్థులు కూడా తమ ప్రయోగాలను వివరించేందుకు పోటీ పడుతున్నతత్వాన్ని చూస్తే రాబోవు రోజుల్లో ఈ బుడతలు ఉన్నత స్థాయికి ఎదగడం ఖాయంగా కనిపిస్తున్నదన్నారు. స్థానిక ఫారెస్ట్ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బాలకృష్ణంరాజు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథానికి అలవాటు పడితే మూఢనమ్మకాలకు దూరంగా ఉంటారన్నారు. శ్రామిక విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డాక్టర్ శివ బాబు మాట్లాడుతూ.. నిత్యజీవితంలో 'సైన్సు' అన్న అంశంపై నిర్వ హించ బడ్డ ఈ సైన్సు ప్రాజెక్టు పోటీలలో 22 స్కూల్స్ నుండి జూనియర్(6,7 తరగతులు) మరియు సీనియర్(8,9,10 తరగతులు) కేటగిరీల్లో మొత్తం 52 ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్యఅతిధులు సర్టిఫికెట్ మరియు మెమొంటో బహుకరించారు. ఈ కార్యక్రమానికి శ్రామిక్ విజ్ఞానకేంద్రం కార్యదర్శి డా.కె.శివబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ డా.ఎ.విజయలక్ష్మి, శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆర్గనైజింగ్ కమిటి సభ్యులు అశోక్ సిరిసి, ఉపాధ్యాయులు రామ చంద్రయ్య, యూసఫ్, కోస్గి లక్ష్మి, సుమలత, ట్రస్ట్ సభ్యులు ఐ.ప్రతాప్ కుమార్, పూలమ్మ, నర్సింలు, పవన్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, ఫారెస్ట్ శాఖ బీట్ ఆఫీసర్, ఇనాయత్ అలీ తదితరులు పాల్గొన్నారు.





ఆకట్టుకున్న ప్రదర్శనలు..

వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు రోబోటిక్, చెత్తతో విద్యుత్ తయారీ, రోబోటిక్ వైద్యం, శస్త్ర చికిత్సలో రోబోలు చేస్తున్న కీలక పాత్ర, డ్రిప్ ద్వారా అధిక ఉత్పత్తి, విద్యుత్ ఆదా లాంటి అంశాలపై చేసిన ప్రయోగాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

సివి రామన్ జయంతిని ఆదర్శంగా తీసుకున్నాం



చెత్తతో విద్యుత్ తయారీకి సంబంధించి తమ పాఠశాల నుండి తయారు చేసిన ప్రదర్శనకు ద్వితీయ బహుమతి వచ్చింది. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉన్నది.

– రోహిత్, బ్రిలియంట్ పాఠశాల విద్యార్థిని

ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సాహాన్ని ఇస్తాయి



శ్రామిక్ విజ్ఞాన కేంద్రం వారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో తమ పాఠశాల తరపునుండి తరచుగా పాల్గొంటున్నాం. ఈసారి కూడా తమ పాఠశాల విద్యార్థులు మెజారిటీ బహుమతులను సాధించారు. లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థిని అమృత అన్నారు.

– అమృత, లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థిని

ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రముఖ సంఘ సంస్కర్త, వాగ్గేయకారుడు, స్వచ్ఛ భారత్ పితామహుడు సంత్ శ్రీ గాడ్గే బాబా 150వ జయంతి పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రం ఐలమ్మ చౌక్ వద్ద సంత్ గాడ్గే బాబా జయంతి కార్యక్రమాన్ని జిల్లా రజక సంఘాల సమితి అధ్యక్షులు నామాల నగేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గాడ్గే బాబా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి సంత్ గాడ్గే బాబా జీవితము, అయన ఉద్యమం, సామాజిక చైతన్య కార్యక్రమాల గురించి వక్తలు కొనియాడుతూ.. భారత ప్రభుత్వం సంత్ గాడ్గే బాబాకి భారత రత్న బహుకరించి గౌరవిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీ జి ఓ అధ్యక్షులు, బహుజన వాది డా. వైద్య నాథ్, ఫోరమ్ ఫర్ బెటట్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిది పూరం మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేతకిలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- భారీగా తరలిరానున్న భక్తులు
- ప్రత్యేక బస్సులను నడపనున్న ఆర్టీసీ



నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయం నవాహ్నిక బ్రహ్మోత్సవాలు ప్రతీ సంవత్సరం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా జాతర మహెూత్స వాలు వైభవంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు కర్ణాటక, మహారాష్ట్రాలకు చెందిన భక్తులు భారీగా తరలి రానున్నారు. దాంతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో శివ రుద్రప్ప నేతృత్వంలో అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

జాతర ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు ఆదివారం అంకురార్పణం, ధ్వజరోహణం,విఘ్నేశ్వర పూజ, రుద్రాభిషేకం,కుంకుమార్చన, శిఖర పూజ,పల్లకి సేవ,భజన కార్యక్రమాలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, నాయకులు సంతోష్పాటిల్,ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

జాతర కార్యక్రమాలు..

24న రుద్రాభిషేకం, కుంకుమార్చన,రాత్రి పల్లకి సేవ, భజన, 25న రుద్రాభిషేకం,కుంకుమార్చన,శేష వాహన సేవ గ్రామ ఊరేగింపు, పల్లకి సేవ తదితర కార్యక్రమాలు చేపట్టను న్నారు.అదేవిధంగా 26న మహాశివరాత్రి సందర్భంగా అగ్ని ప్రతిష్ఠ, గణపతి హెూమం,అభిషేకం,రాత్రి లింగోద్భవ మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, రిత్వికరణ, పల్లకి సేవ 27న అభిషేకం, కుంకు మార్చన, రుద్ర సహకార హెూమం, నవగ్రహ శాంతి హెూమం, నంది వాహన సేవ, అగ్నిగుండం,అగ్ని ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహిస్తారు. 28న అగ్నిగుండం, రుద్ర సహకార హెూమం, పూర్ణాహుతి,పార్వతి పరమేశ్వరుల కళ్యాణం, విమాన రథోత్సవం, పల్లకి సేవ కార్యక్రమాలు జరుగు తాయి. మార్చి 1,2 వ తేదీల్లో అభిషేకం, కుంకుమార్చన, పల్లకి సేవ,భజన 3వ తేదీన లక్ష బిల్వార్చన, అన్నదానం, పల్లకి సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జహీరాబాద్ డిపో నుండి ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులను నడపనున్నారు. జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు, ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలోశాంతి భద్రతలకు మిగితం కలగకుండా పటిష్ఠ బందోబస్తుకు ఏర్పాట్లు చేయనున్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ ఈవో శివ రుద్రప్ప కోరారు.



ఆర్టీసీ సిబ్బందికి శిక్షణ



నవతెలంగాణ-నారాయణఖేడ్రూరల్

నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోలో ఉద్యోగులకు పవర్ పాం యింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎండి సజ్జనార్ ఆదేశాలతో ఈనెల 18వ తేదీ నుంచి వారం రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని డిపో మేనేజర్ మల్లేశం తెలిపారు. రోజుకు 35 మంది ఉద్యోగులకు వారి విధి నిర్వహణ పనితీరు మెరు గుపరచడం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్థ మనది అనుకోని.. సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రాబోయే కాలంలో నారాయణఖేడ్ను ప్రమాదల రహిత డిపోగా తీర్చిదిద్దాలన్నారు. ఉద్యోగులు, సిబ్బంది టీం వర్క్తో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీర్ దశరదరావు, అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు, సూపర్డెంట్ నందులాల్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలను వట్పల్లిలోనే నిర్వహించాలి



నవతెలంగాణ-వట్పల్లి

వట్పల్లి మండలానికి మూడేళ్ల క్రితం మంజూరైన కస్తూర్బా పాఠశాలను అందోల్లో కొనసాగిస్తున్నారని.. దానిని వెంటనే వట్పల్లి మండలానికి తరలించాలని దళిత సంఘాల నాయకుడు దేవరాజ్ అన్నారు. ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. గత ప్రభుత్వ హయాంలో వట్పల్లి మండలానికి మంజూరైన కస్తూర్బా పాఠశాలను వసతుల కొరత పేరు చెప్పి అధికారులు అందోల్ మండలానికి తరలించారన్నారు. అక్కడ బాలికల కోసం నిర్మించిన కళాశాల భవనంలో వట్పల్లికి సంబంధించిన కస్తూర్బా పాఠశాలను కొనసాగిస్తున్నా రన్నారు. వట్పల్లి మండలంలో కస్తూర్బా పాఠశాల లేకపోవడంతో బాలికలు పదో తరగతి వరకే పరి మితమవుతున్నారన్నారు. పై చదువులకు దూరం అవుతున్నారన్నారు. కస్తూర్బా పాఠశాల మండల కేంద్రంలో ఉంటే చాలా గ్రామాల విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుం దన్నారు. కస్తూర్బా పాఠశాల కోసం డాన్ బాస్కో పాఠశాల ఫస్ట్ ఫ్లోర్ను పరిశీలించిన అధికారులు.. మౌనం దాల్చ డంతో అందోల్కు తరలిపోయిందన్నారు. అయితే మోడల్ స్కూల్ ఏరియాలో అన్ని సౌకర్యాలతో నిర్మించిన భవనం లోకి కస్తూర్బా పాఠశాలను మార్చుతున్నట్టు ఊడు నెలల క్రితమే వార్తలు వచ్చాయన్నారు. కానీ ఇప్పటివరకు దాని గురించి అధికారులు ఉసేత్తకపోవడం విచారకరమన్నారు. మంత్రి నియోజకవర్గంలోనే అధికారుల నిర్లక్ష్యంతో కస్తూర్బా పాఠశాల మండల కేంద్రానికి రాలేక పోతున్నదన్నారు. అల్లాదుర్గం మండలానికి మంజూరైన మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలను పటాన్చెరువు మండలం ఇంద్రేశంలో కొనసాగి స్తున్నారన్నారు. అదే పాఠశాలను వట్పల్లి మండలానికి తరలించేందుకు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ప్రయత్నం చేశారన్నారు. అప్పటి కలెక్టర్ శరత్తో కలిసి వట్పల్లిలోని శివ శివాని కాలేజీలో కొనసా గించేందుకు కళాశాల ఫస్ట్ ఫ్లోర్ గదులను కూడా సిద్ధం చేశా రన్నారు. ప్రభుత్వం మారగానే అధికారులు ఆ విషయాన్నే మర్చిపోయారన్నారు. ప్రస్తుతం కస్తూర్బా పాఠశాల పరిస్థితి కూడా అదేవిధంగా తయారైందన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టి సారించి కస్తూర్బా పాఠశాలను తరలి ంచేందుకు అధికారులను ఆదేశించాలని కోరారు. అధికా రులు స్పందించకుంటే ఆందోళనకైనా సిద్ధం గా ఉన్నామన్నారు.

కాలుష్యం వెదజల్లే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

కాలుష్యం వెదజల్లే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన పారిశ్రామిక వాడలో పర్యటించి మన్నె కుంట సమీపంలో కాలుష్య జలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బొల్లారంలోని గ్లోకెం ఇండస్ట్రీస్,హైగ్రో, శ్రీకృష్ణ ఫార్మా, బాలాజీ అమైన్ తదితర పరిశ్రమలు తమ అవుట్ లెట్ల ద్వారా రాత్రి వేళల్లో యథేచ్ఛగా కాలుష్య జలాలను బయటకు వదులుతూ పర్యావ రణానికి తూట్లు పొడుస్తున్నాయన్నారు. దాంతో భూగర్భ జలాలు సైతం కాలుష్యంగా మారుతున్నాయని.. కుంటలు చెరు వులు కాలుష్య జలాలుగా మారాయన్నారు. రాత్రి వేళల్లో ఘాటైన వాసనలతో స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు. శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడన టుగా వ్యవహరించడం తోనే ఈ పరిస్థితి నెలకొందని స్థాని కులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకో వాలన్నారు. లేని పక్షంలో కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శికి లిఖితపూర్వ కంగా ఫి ర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్, పాండు తదితరులున్నారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



(ఫైల్)

నవతెలంగాణ-కొండపాక

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సిరిసినగండ్ల గ్రామంలో చోటు చేసకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దేవి రెడ్డి ఉదయ్ కిరణ్ రెడ్డి ద్విచక్ర వాహనంపై తన సొంత పనుల నిమిత్తం సిద్దిపేట పట్టణానికి తన మిత్రుడు శ్రీకాంత్‌తో కలిసి వెళ్లాడు. పనులు ముగించుకొని స్వగ్రామానికి బయలుదేరాడు. సిరిసినగండ్ల గ్రామ శివారులోకి రాగానే వాహనం అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొట్టడంతో ఉదయ్ కిరణ్ రెడ్డి అక్కడికక్కడే మృతిచెందగా, ఆయన మిత్రుడు శ్రీకాంత్‌కు కాలు విరిగి తీవ్ర గాయాలు అయ్యాయని గ్రామస్తులు తెలిపారు.

సులభమైన పద్ధతుల్లో బోధన చేయాలి



నవతెలంగాణ-కొండపాక

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సులభమైన పద్ధతుల్లో బోధన చేయాలని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. మండలంలోని కొనాయిపల్లి, వడ్డెర కాలనీ, హనుమాన్ నగర్, మాత్ పల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. బోధన అభ్యసన పరికరాలతో విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తూ వారిలోని సృజనాత్మకతను వెలికితీయాలన్నారు. చదవడం రాయడంతో పాటు చదువుకున్న అంశాన్ని అర్థం చేసుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

సర్వేయర్‌పై దాడి.. కేసు నమోదు



నవతెలంగాణ-శివ్వంపేట

భూమి కొలతలకు వెళ్లిన సర్వేయర్‌పై దాడి చేసిన ఘటనలో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి అన్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ బంజారాహిల్స్‌కు చెందిన నివేదిత రెడ్డి మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామ శివారులో 4 ఎకరాల 15 గుంటల భూమిని కొనుగోలు చేసి అందులో మొక్కజొన్న, కంది పంటలను సాగు చేస్తున్నారని తెలిపారు. కొనుగోలు చేసిన భూమి విస్తీర్ణం తక్కువ వస్తుందని గ్రహించి భూమిని సర్వే చేయడానికి నిర్ణయించి ప్రైవేట్ సర్వేయర్ బొడ్డు రమేష్‌తో ఈ నెల 22న భూమి కొలతలు చేస్తుండగా పొలం పక్కనే ఉన్న శంకర్ తాండకు చెందిన కేతావత్ రాజు సర్వేను అడ్డుకొని సర్వేయర్ రమేష్‌పై కట్టెతో దాడి చేసి ఇష్టం వచ్చినట్లు కొట్టి సర్వేయర్‌ను గాయపరిచాడు. ఈ విషయంలో భూమి యాజమాని నివేదిత రెడ్డి ఆదివారం చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.




రామాయంపేటకు బస్సులు రావా...?



- ఒకప్పుడు పట్టణానికి వచ్చే లగ్జరీ, సూపర్ లగ్జరీ, సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లు
- బైపాస్ మీదుగా వెళుతున్నా, రామాయంపేటకు రావట్లేదు..!
- కామారెడ్డి టిక్కెట్టు తీసుకున్నా, బైపాస్ రోడ్డులోనైనా ఆపుతలేరు..?
- సరిపడ బస్సులు లేక ప్రయాణికుల అవస్థలు
- ఉచిత బస్సుతో పెరిగిన కష్టాలు
- బస్సుల కోసం ఆందోళనకు సిద్ధం అవుతున్న స్థానికులు

నవతెలంగాణ-రామాయంపేట

ఒకప్పుడు రామాయంపేట పట్టణం ప్రయాణికులకు ప్రధాన కేంద్రంగా ఉండేది. నేషనల్ హైవే రోడ్డు పట్టణం మీదుగా ఉండటం వల్ల ఎక్స్‌ప్రెస్, లగ్జరీ, సూపర్ లగ్జరీ, సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ వంటి అన్ని రకాల బస్సులు ఇక్కడ ఆగేవి. రామాయంపేట పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు హైదరాబాద్, నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్ వంటి నగరాలకు వెళ్లాలన్నా, అక్కడ నుంచి రామయంపేటకు రావాలన్నా, ఏ సమయంలో అయినా బస్సులు అందుబాటులో ఉండేవి. అలాంటిది రామాయం పేటకు ప్రస్తుతం రావాలంటే గంటల తరబడి వేచి ఉన్నా, బస్సులు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది.

బైపాస్ ఏర్పాటుతో మారిన పరిస్థితి

నేషనల్ హైవే రోడ్డు వెడల్పులో భాగంగా, రామాయంపేట మీదుగా బైపాస్ రోడ్డు ఏర్పాటు చేశారు. అప్పటిదాకా రామాయంపేటకు వచ్చే లగ్జరీ, సూపర్ లగ్జరీ, సూపర్ ఎక్స్‌ప్రెస్ బస్సులు మెల్లిమెల్లిగా, ఒక్కొక్కటిగా తగ్గిపోయాయి. మొదట్లో సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ బస్సులు మాత్రమే, బైపాస్ మీదుగా వెళ్లిపోయేవి. పర్వాలేదులే.. లగ్జరీలు, సూపర్ లగ్జరీలు వస్తున్నాయని స్థానికులు తృప్తి చెందారు. ఒక్కొక్క బస్సును అధికారులు తొలగించారు. ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్ బస్సులు మినహాయించి, ఇతర ఏ బస్సులు కూడా రామాయంపేటకు రావడం లేదు.

ఉచిత బస్సుతో పెరిగిన కష్టాలు

తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి ఈ సమస్య మరింత తీవ్రమైంది. ఉచిత ప్రయాణం వల్ల మహిళల రాకపోకలు భారీగా పెరిగాయి. కానీ ఈ డిమాండ్‌కు తగ్గట్టుగా బస్సుల సంఖ్యను ప్రభుత్వం పెంచలేదు. దీంతో స్థానిక ప్రయాణికులు మరింత ఇబ్బందుల్లో పడ్డారు. గంటల తరబడి వేచి చూసినా బస్సులు రావడం లేదని, చూడగా.. చూడగా ఓ బస్సు వచ్చినా.. బస్సులో నిలబడటానికి కూడా స్థలం ఉండడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కామారెడ్డి టిక్కెట్టు తీసుకున్నా, బైపాస్ రోడ్డులోనైనా ఆపుతలేరు..?

హైదరాబాద్ నుంచి రామాయంపేటకు వెళ్లే ప్రయాణికులు కామారెడ్డికి టికెట్ తీసుకున్నా, రామాయంపేట బైపాస్‌లోనైనా బస్సు ఆపాలని కోరితే, డ్రైవర్లు ఆపడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రామాయంపేట బైపాస్ రోడ్డులో ఆపాలని అడిగితే, బస్సు ఎక్కించుకోవడం లేదని అంటున్నారు. రామాయంపేట పరిసర ప్రాంతంలో ఏదో ఒకచోట కొద్దిగా స్లో చేసిన దిగిపోతామని అడిగితే, బస్సు సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని అంటున్నారు. బస్సులు నేరుగా కామారెడ్డికి వెళ్లిపోతుండటంతో ప్రయాణికులు మరింత ఇబ్బంది పడుతున్నారు.

ఉద్యమాలకు సిద్ధమవుతున్న స్థానికులు

రామాయంపేట పట్టణానికి సరైన బస్సు సౌకర్యం కల్పించాలని, లగ్జరీలు సూపర్ లగ్జరీ బస్సులు రామాయంపేటలో ఆపాలని, స్థానికులు ఉద్యమాలకు సిద్ధమవుతున్నారు. లగ్జరీ, సూపర్ లగ్జరీ బస్సులు మళ్లీ రామాయంపేట బస్టాండ్‌లో ఆగాలన్న డిమాండ్ రోజురోజుకు బలపడుతోంది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగే అవకాశముంది.

మల్లన్నకు బండ్ల బోనాలు

- పోతరాజుల శివసత్తుల విన్యాసాలు



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి చేరిలా గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా మల్లన్నకు బండ్ల బోనాలు పోతరాజుల విన్యాసం, శివసత్తుల పూనకంతో పాటు ఒగ్గు కళాకారుల మధ్య మల్లన్న ఆలయ కమిటీ సభ్యులతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా శివరాత్రికి నాలుగు రోజుల ముందు మల్లన్న ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. రెండు రోజులపాటు జరిగే మల్లన్న జాతర ఉత్సవాల్లో మొదటిరోజు బండ్ల బోనాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మల్లన్న భక్తులు చుట్టుపక్కల గ్రామాలు పెద్దాపూర్, ఆరెగూడెం, చర్లపల్లి, వెల్దుర్తితో పాటు మరికొన్ని గ్రామాల ప్రజలు వారి వారి మొక్కులను తీర్చుకుంటున్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



నవతెలంగాణ-కొల్చారం

పొట్టకూటి కోసం ఓ కంపెనీకి చెందిన అడ్వర్టైజ్మెంట్ బోర్డును బిగించేందుకు వచ్చిన ముగ్గురు వ్యక్తుల్లో విద్యుత్ షాక్‌తో ఒకరు మరణించిన సంఘటన కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ కు చెందిన మొగుడంపల్లి నవీన్ కుమార్ (45) తోపాటు పత్తి రాజు, కొడారి వంశీ లు రంగంపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, హార్డ్వేర్ షాపు పక్కన రాధా స్టీల్ టిఎంటి కంపెనీకి చెందిన 20 ఫీట్ల పొడవు, 4 ఫీట్ల వెడల్పు గల అడ్వటైజ్మెంట్ బోర్డును బిగించేందుకు వచ్చారు. అయితే బోర్డును పైకి లేపి బిగిస్తున్న క్రమంలో ప్రమాదవశత్తు విద్యుత్ వైర్లకు తగలడంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగిలింది. ఈ ఘటనలో నవీన్ కుమార్‌కు విద్యుత్ షాక్ తగిలింది. వెంటనే రాజు, వంశీలు చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే నవీన్ కుమార్ చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని ఫైజాబాద్ గ్రామంలో చిలుముల శేష సాయి రెడ్డి యువసేన సభ్యులు మల్లేశం తండ్రి మరణ వార్త తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి చిలుముల శేష సాయిరెడ్డి ఆదివారం మల్లేశం కుటుంబాన్ని పరామర్శించారు. మల్లేశం కుటుంబానికి సానుభూతి తెలుపుతూ రూ.10 వేల ఆర్థిక సాయాన్ని సాయిరెడ్డి అందజేశారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తానని సాయిరెడ్డి తెలిపారు. మాజీ యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బెస్త చిరంజీవి, మండల్ యూత్ ప్రెసిడెంట్ రాజు, గోవర్ధన్, ఫైజాబాద్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు, నాగేష్ అమరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



దళితుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

- పాలకులు మారినా దళితుల బతుకులు మారట్లేదు
- మార్చి 22న మెదక్‌లో డీహెచ్ పీఎస్ జిల్లా మహాసభలు
- సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి



నవతెలంగాణ-మెదక్ టౌన్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని సీపీఐ సీనియర్ నాయకులు, జిల్లా మాజీ కార్యదర్శి ఆకిరెడ్డి రాజిరెడ్డి విమర్శించారు. మార్చి 22న మెదక్‌లోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించే దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) జిల్లా మూడో మహాసభలకు సంబందించిన కరపత్రాలను ఆదివారం మెదక్ పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 ఏండ్లు గడిచినా నేటికీ జిల్లాలో కులవివక్ష, అంటరానితం, రెండు గ్లాసుల పద్దతి కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు బడ్జెట్‌లో వాటాగా కేటాయించాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు ఇవ్వాల్సిన సబ్సిడీ రుణాలు ఇవ్వడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రయివేట్ రంగంలో దళితులకు రిజర్వేషన్లు కల్పించాలని, ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం, కుల నిర్మూలన కాగితాలకే పరిమితమైందని ఆయన వాపోయారు. దళితులను పాలకులు జెండాలు మోసే కూలీలుగా, ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ళు, ఇతర సంక్షేమ పథకాల్లో దళితులకు ప్రత్యేకంగా వాటా కేటాయించాలన్నారు. దళితు ల హక్కుల పరిరక్షణ కోసం దళిత హక్కుల పోరాట సమితి నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. జిల్లా కేంద్రం లో తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని వెంటనే పునరుద్దరించాలన్నారు. మెదక్‌లో అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం పాలకులు చర్యలు చేపట్టా లన్నారు. మార్చి 22న మెదక్ లోని టిఎన్జీవో భవన్‌లో డీహెచ్పిఎస్ జిల్లా మూడవ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యద ర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యేసు రత్నం అనిల్ కుమార్‌లు హాజ రువుతున్నట్లు తెలిపారు. మహాసభలను విజయ వంతం చేయాలని ఆయన కోరారు. దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా నాయ కులు సంగమేశ్వర్, సంతోష, లక్ష్మణ్, కిషన్, గౌతమ్, దశరథ్ పాల్గొన్నారు.

పిల్లుట్లలో పుస్తెమట్టెలను అందించిన మహేష్ గుప్త



నవతెలంగాణ-శివ్వంపేట

ప్రతినిత్యం సేవా కార్యక్రమాలలో ముందుండే జెడ్పీ ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త పేదింటి ఆడపిల్ల పెండ్లికి అండగా నిలిచారు. మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ముంద్రాతి నర్సిములు, లక్ష్మీ మనుమరాలు రాయిలాపూర్ రాయేల్లి అనూష వివాహానికి ఆదివారం పుస్తెమట్టెలను బహుకరించగా మాజీ ఉపసర్పంచులు నాయిని దామోదర్ రెడ్డి, చింత స్వామి, గ్రామకమిటీ మాజీ అధ్యక్షులు బబ్బురి వెంకటేష్ యాదవ్, డాక్టర్ సంద్ర సుదర్శన్, గ్రామకమిటీ ఉపాధ్యక్షులు పిల్లి శివకుమార్, జనుముల గణేష్, చింత భాగయ్య దాసరి రాములు, జోగు ఏసులు వధువు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెండ్లిలకు తనవంతు సహకారం తప్పకుండా అందజేస్తానన్నారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తూనే అడిగిన వారికి కాదనకుండా గ్రామంలో ఎంతో మందికి సహాయం అందిస్తున్న పబ్బ మహేష్ గుప్తకు పిల్లుట్ల గ్రామస్తుల తరుపున గ్రామకమిటీ ఉపాధ్యక్షులు పిల్లి శివకుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా చేపలు పట్టే వారిపై చర్యలు తీసుకోవాలి

- ముదిరాజ్ మత్స్యకారుల సంఘ రాష్ట్ర నాయకులు




నవతెలంగాణ-నిజాంపేట

తమ గ్రామంలో అక్రమంగా చేపలు పట్టే వారిపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం మత్స్యకారుల సంఘం నాయకులు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మత్స్యకారుల సంఘ రాష్ట్ర నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ.. బచ్చురాజు పల్లి గ్రామంలో గల చెరువులో కొంతమంది తాండ వాసులు చేపలు పడుతున్నారని గతంలో కూడా రెండు మూడుసార్లు ఈ విషయం చూసీ చూడనట్లు వదిలేసినప్పటికీ ఇలాంటి దుశ్చర్యకు మళ్ళీ పాల్ప డుతున్నారని పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ సంఘ మత్స్య కారులకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో చెరువులకు చేపలు పంపిణీ చేసిందని, చేపలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం 268 జీవోను తీసుకువ చ్చిందని చెరువులపై సొసైటీకి తప్ప గ్రామపంచా యతీల కు ఎలాంటి అధి.కారం లేదన్నారు. ఒకవేళ సొసైటీ ఉన్నప్పుడు గ్రామా ల్లో గ్రామ పంచాయతీ, అధికారులు జోక్యం చేసుకుం టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల ని హైకోర్టు 33 జిల్లాలకు సంబంధించి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గొల్ల రాజు, స్వామి, లింగం, ఎల్లేశం, మల్లయ్య మహేష్ ముత్యాలు పాల్గొన్నారు.

బుగ్గ రాజేశ్వర స్వామి వార్షికోత్సవ ఉత్సవాల్లో పాల్గొనండి..

- ఆలయ చైర్మెన్ బాగన్న గారి కరుణాకర్



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ఆదివారం నుండి ప్రారంభమై బుధవారం వరకు జరిగే శ్రీ పార్వతీ బుగ్గ రాజేశ్వర స్వామి 23వ వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావాలని కోరుతూ.. జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖతో పాటు బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులకు ఆహ్వాన పత్రికను అందజేసినట్లు బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయ చైర్మెన్ బాగన్న గారి కరుణాకర్ అన్నారు. .ఆదివారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. మంత్రులతో పాటు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు, ప్రభుత్వ చీఫ్ విప్పు ఆది శ్రీనివాస్ తదితరులకు ఆహ్వాన పత్రికను అందజేసినట్లు ఆయన తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలు భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మహాశివరాత్రి రోజున పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

సన్నకారు రైతులను నూతన వ్యవసాయం వైపు మళ్లించాలి

- తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం
- మాజీ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

గ్రామాలలో సన్నకారు రైతులను నూతన వ్యవసాయం వైపు మళ్లించాలని, తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం పొందే విధంగా రైతులు కృషి చేయాలని హవేలీ ఘనపూర్ మాజీ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి అన్నారు. మండలంలోని కూచన్ పల్లిలో గ్రీన్ షెడ్ సాగుపై ఆదివారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ షెడ్ పంటలకు వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఉంటుందని, తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ దిగుబడి, ఎరువుల వాడకం తక్కువ, పూలు, కూరగాయలకు అనుకూలమని వివరించారు. ఖేతి కంపెనీ ముఖ్య ఉద్దేశం చిన్న, సన్నకారు రైతులను నూతన వ్యవసాయం వైపు మళ్ళించడంచ, వారిని అభివృద్ధి పరచడం కొరకు గ్రీన్ హౌస్ తీసుకురావడం, ఈ గ్రీన్ హౌస్ తక్కువ స్థలంలో తక్కువ పెట్టుబడితో తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం పొందేటట్టు ఖేతి సంస్థలు రైతులకు గ్రీన్ హౌస్ అందజేయడం జరుగుతుందన్నారు. గ్రీన్‌హౌస్‌లో అధికంగా పండే పంటలు ఇంగ్లీష్ కీరదోస, ఆకుకూరలు క్యాప్సికం, టమాటో, బీర్నిస్, బ్రకోలి, క్యాబేజీ, క్యాలీఫ్లవర్ వివిధ రకాల నర్సరీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖేతి సంస్థ మేనేజర్ విఠల్, ప్రతినిధులు ప్రవీణ్, నవీన్, మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, రైతులు సిద్ధి రెడ్డి, గోపాలరావు, ప్రమోద్, నరేందర్ రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, రాజు, బయ్యన్న రైతులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాపీఠంలో 1.08 కోటి రుద్రాక్షల శివలింగం ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మండలం ఫసల్వాది సమీపంలోని శ్రీ జ్యోతిర్మాస విద్యాదేశంలో ఆదివారం సాయంత్రం 1.08 రుద్రాక్షలతో తయారుచేసిన రుద్రాక్ష శివలింగాన్ని ఆవిష్కరించారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విద్యాపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ మహేశ్వరి శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 26వ తేదీన ఆశ్రమకు వచ్చే ప్రతి భక్తుడు కోటి రుద్రాక్ష శివలింగానికి అభిషేకం చేసే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. అంతకుముందు సరస్వతి దేవి అమ్మవారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, కాసాల బుచ్చిరెడ్డి, మనోహర్ గౌడ్, రాజేశ్వర్ రావు దేశ్ పాండే, పీఠం సభ్యులు పాల్గొన్నారు.

యువ ప్రతిభకు అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు

- తెలంగాణ రాష్ట్ర ఉన్నత మండలి చైర్మెన్ ప్రొఫెసర్ డాక్టర్ బాల కిష్టారెడ్డి
- విజయవంతంగా ముగిసిన ఈ బాహాసే ఇండియా 2025 బగ్గిల ఫైనల్ పోటీలు
- విజేతగా నిలిచిన ఎంఐటి అకాడమీ ఆఫ్ పూణే ఇంజనీరింగ్ బీమా పాటిల్ కళాశాల
- విజేతలకు బహుమతులు అందజేసిన అతిథులు





నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి.వి.రాజు ఇంజనీరింగ్ కళాశాలలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ బాహాసే ఇండియా పోటీలలో భాగంగా నాలుగవ రోజు ఆదివారం ఎలక్ట్రికల్ కార్ రేసింగ్ పోటీలు హెూరాహెూరీగా ఈ పోటీలకు 51 బృందాలు సాంకేతికంగా తనిఖీ చేయగా వాటిలో 44 జట్లు కఠినమైన సవాళ్లకు ఎదుర్కొని ఈవెంట్ చివరి వరకు అర్హత సాధించి పోటీలో తలపడ్డాయి. నాలుగవ రోజు నాలుగు గంటల పాటు ఎండురెన్స్ నిర్వహించారు. ఇందులో ద్రోణాచార్య అవార్డు అకాడమీ ఆఫ్ పూణే ఇంజనీరింగ్ కు చెందిన బీమా గౌడు పాటిల్ కళాశాల కారు నెంబర్ ఈ 47 మొదటి స్థానం దక్కించుకుంది , రెండవ స్థానంలో గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఔరంగాబాద్ నిలువగా, మూడవ స్థానంలో నర్సాపూర్ బీవీఆర్ఐటి కళాశాల నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ డాక్టర్ వి బాల కిష్టారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉన్నత మండలి చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిక్ ఆటోమెటిక్ అండ్ సెమీ కండక్టర్ తయారీలో ఆవిష్కరణలకు ఉన్నాయని, యువ ప్రతిభకు భారతదేశంలో చాలా అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఆచరణాత్మకంగా అందేలా చేయూతనిస్తాయని ఆయన తెలియజేశారు. అదేవిధంగా విష్ణు విద్య సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఇటువంటి పోటీలకు నాంది పలుకుతూ దక్షిణ భారతదేశంలో రెండవసారి నిర్వహించే అవకాశం తమ కళాశాలకు దక్కడం గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. విద్యార్థులకు తరగతి గది అవతల పాఠ్యాంశాలను నేర్చుకునేందుకు కృషి చేస్తామన్నారు. బి.వి.ఆర్ ఐటి కళాశాల టెక్నాలజీలకు మారుపేరుగా ఇంజనీరింగ్ విద్య నందు ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన గుర్తు చేశారు. అనంతరం ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ బహుసే ఇండియా బాలరాజ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈబాహసే ఇండియా యొక్క 10 అద్భుతమైన సంవత్సరాలలో ఈ సంవత్సరం సాక్షిగా ప్రత్యేకమైన వని బాహాసే ఇండియా ఈవెంట్ చరిత్రలో జట్ల గరిష్ఠ భాగస్వామ్యం, సాంకేతిక నైపుణ్యం, స్థిరత్వం కనెక్టివిటీ యొక్క ప్రధాన స్తంభాలపై నిలుస్తుందన్నారు. ఈ పోటీలకు వచ్చిన విద్యార్థులకు అధ్యాపకులకు బీవిఆర్ఐటి కళాశాల యాజమాన్యం ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో బిపిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ సుకుమార్ జైన్, విష్ణు విద్యా సంస్థల చైర్మన్ విష్ణు రాజు, ఎయిట్ ఇయర్స్ డైరెక్టర్ రామంతం టాటా మోటార్స్ జనరల్ మేనేజర్ ఉమేష్, అభియాన్కర్ ఈ భాజా సైన్ ఇండియా కన్వీనర్ వినోద్ కుమార్, బాలసుబ్రమణ్యం, డాక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దూబే, డీజీఎం కాంతారావు, మేనేజర్ బాపురాజ్, ఏవో సురేష్, ఆయా రాష్ట్రాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ రహిత రుణాలతో ఆర్థిక స్వావలంబన



నవతెలంగాణ-గజ్వేల్

ఒక అభివృద్ధి శీల సమాజాన్ని నిర్మించాలంటే, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సహాయం చేయడం ఎంతో అవసరమని కిద్మత్ అసోసియేషన్ కోఆర్డినేటర్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ..ఈ లక్ష్యాన్ని ముందుంచుకుని, ఖిద్మత్ బ్యాంక్ వడ్డీ రహిత రుణాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ స్కీమ్ ప్రత్యేకంగా చిన్న వ్యాపారులు, స్ట్రీట్ వెండర్లు, ఆటో, రిక్షా డ్రైవర్లు, స్వయం ఉపాధి ప్రోత్సహించే వ్యక్తులకు ఆర్థిక మద్దతుగా నిలుస్తుందన్నారు. వడ్డీ లేకుండా రుణాలను పొందే వీలుండటంతో, చిన్న తరహా వ్యాపారాలు అభివృద్ధి చెందే అవకాశం పొందుతున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబాలు తక్కువ ఒత్తిడితో తమ జీవన ప్రమాణాలను మెరుగుపరచొచ్చు అన్నారు. వడ్డీ రహిత మైక్రో ఫైనాన్స్ విధానం ద్వారా సమాజంలో ఆర్థిక స్థిరత్వం పెంచడం ప్రధాన లక్ష్యంగా ఖిద్మత్ బ్యాంక్ ముందుకు వస్తుందన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

- బత్తుల అభిషేక్ భాను, అముదాల రంజిత్ రెడ్డి




నవతెలంగాణ-సిద్దిపేట

ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఆరో మహాసభలు ప్రెస్ క్లబ్‌లో జరగగా, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టీ నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బత్తుల అభిషేక్ భాను, ఆముదాల రంజిత్ రెడ్డి ఎన్నికయ్యారని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా తాడూరి భరత్ కుమార్, కోనేరు ప్రవీణ్, కార్యదర్శులు అర్చన, మైసంపల్లి రాహుల్, చెప్యాల సంతోష్, కమిటీ సభ్యులుగా లెనిన్, సుద్దాల వంశీ, భాస్కర్, గుండె అరుణ్, నాగపురి కిరణ్, లక్ష్మణ్ నాయక్, వంశీ ఎన్నికైనట్లు తెలిపారు. నూతన కమిటీ జిల్లాలో విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేయాలని, ప్రభుత్వ విద్య రక్షణ కోసం కృషి చేయాలని సూచించారు.

రోడ్డుపై ప్రమాదకరంగా కంకర నిల్వ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని బేగంపేట గ్రామంలోని ప్రధాన సీసీ రోడ్డుపై ఏడాదిగా కంకర నిల్వ ఉంటుంది. దీంతో రోడ్డుపై రాకపోకలు సాగించే వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై ప్రమాదకరంగా మారిన కంకర నిల్వను తొలగించేల సత్వర చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

నరేందర్ రెడ్డి ఎన్నిక..భవితకు భరోసా..

- దాచారంలో కాంగ్రెస్ శ్రేణుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మొదటి ప్రాధాన్యతనిచ్చి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిపిన వుట్కూరి నరేందర్ రెడ్డి ఎన్నిక పట్టభద్రుల భవితకు భరోసాగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దాచారం గ్రామంలోని పట్టభద్రులను క్షేత్రస్థాయిలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని భారీ మేజారిటీతో ఎన్నుకోవాలని ఓట్లు అభ్యర్థించారు. నాయకులు ఒగ్గు దామోదర్, ఏఎంసీ వైస్ ఛైర్మెన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, బైర సంతోష్, సంతోష్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లికూతురుకు పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మర్మాముల, గ్రామానికి చెందిన జంజాల సాయిబాబా, ఎల్లమ్మ దంపతుల పెద్ద కూతురు కళ్యాణి, వివాహానికి మద్దూరు మండల మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, గ్రామ మాజీ సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరుశరాములుగౌడ్, సహకారంతో పుస్తె మట్టెలు, రూ.5 వేల నగదు అందించడంతో మర్మముల, చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆదివారం పెళ్లికూతురుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో నిర్మించిన శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణ దాత మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్‌కు మహాశివరాత్రి మహోత్సవానికి రావాలని పందిల్ల మాజీ సర్పంచ్ తోడేటి రమేష్ ఆహ్వాన పత్రిక అందజేశారు. గతంలో ఆలయ నిర్మాణం కోసం గతంలో రూ.2,86,000లు, ఆలయ దర్వాజా నిర్మాణం కొరకు రూ.25వేలు మాజీ ఎమ్మెల్యే అందజేసినట్లు తెలిపారు.

"పసిడి పలుకులు" గ్రంథ పరిచయం



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక పెన్షన్ భవన్‌లో సిద్దిపేట జిల్లా రచయితల సంఘం (సిరసం) ఆధ్వర్యంలో ప్రముఖ కవి, బాల సాహితీ వేత్త అమ్మన చంద్రారెడ్డి రచించిన 'పసిడి పలుకులు(బాల గేయాలు)' అను పుస్తక పరిచయ సభ ఆదివారం నిర్వహించారు. కవి వర్కోలు లక్ష్మయ్య గ్రంథములోని గేయాలను రాగ యుక్తంగా చదివి పరిచయంచేస్తూ, నేటి బాలలకు ఈ పుస్తకం ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. కవి అమ్మన చంద్రారెడ్డి తన స్పందనను తెలియజేస్తూ నేటి తరం బాల బాలికలకు ఇలాంటి బాల గేయాలను పరిచయం చేస్తే, వారికి బాల సాహిత్యం పట్ల అభిరుచి కలిగి, భవిష్యత్తులో సంస్కృతి, సంప్రదాయాలు, సమాజంలో గౌరవ మర్యాదలు, అనుబంధాల అవగాహన, భాషా నైపుణ్యం అలవరుచుకొని మంచి పౌరులుగా తయారయే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కవులు పెందోట వేంకటేశ్వర్లు, పప్పుల రాజిరెడ్డి, కేసుగారి రాములు, ఆర్.రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మ్యాజిక్ రమేష్‌ను అభినందించిన శ్రీవాణి స్కూల్ డైరెక్టర్



నవతెలంగాణ-సిద్దిపేట

మ్యాజిక్ డే సందర్భంగా సిద్దిపేటకు చెందిన ప్రముఖ మ్యాజిక్, వెంట్రిలాక్విజం కళాకారుడు వై.రమేష్‌ని శ్రీవాణి పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. సత్యం మెమొంటో అందించి, ప్రశంసించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మ్యాజిక్ ఒక కళ మాత్రమే కాకుండా, సమాజానికి వినోదాన్ని అందించే గొప్ప సాధనం. మ్యాజిక్ కళా తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి స్నానం ఆరోగ్యకరం



నవతెలంగాణ-సిద్దిపేట

మట్టి స్నానం ఆరోగ్యకరమని యోగ శిక్షకులు తోట సతీష్ అన్నారు. వ్యాసమహర్షి యోగ సొసైటీ ఆధ్వర్యంలో మట్టి స్నానం కార్యక్రమం ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసమహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మట్టి స్నానం నిర్వహించామని, ఇలా చేయడం వల్ల శరీరంలోని అనేక రుగ్మతలను దూరం చేస్తుందని, చర్మవ్యాధులు, కీళ్ల నొప్పులు, అధిక బరువు, డయాబెటిస్, రక్తపోటు మొదలగు సమస్యలను తగ్గిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, వ్యాసమహర్షి యోగా సభ్యులు సురేష్, సాయితేజ, ఆనంద్, కిషన్ పాల్గొన్నారు.

కేసీఆర్ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్స్ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ మంజునాథ గ్యాస్ట్రోలివర్, మెటర్నిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ సాయి శ్రీ రాచకొండ, రిచ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్స్ ఎం. రవితేజ గౌడ్, ఏ. సంతోష్ కుమార్, చంద్రశేఖర్ సంయుక్తంగా నిర్వహించారు. దాదాపు 300 మంది పిల్లలకు, మహిళలకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పేషెంట్లకు తగు సూచనలు, జాగ్రత్తలు వైద్యులు వివరించారు. ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వైద్య శిబిరం నిర్వహించినందుకు కాలనీవాసులు డాక్టర్ల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన గురుకులాల ప్రవేశ పరిక్ష



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసిందని పరీక్ష నోడల్ అధికారి దుర్గారెడ్డి తెలిపారు. జిల్లాలోని పది పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్షకు మొత్తం విద్యార్థులు 3524కు గాను, హజరైన విద్యార్థుల సంఖ్య 3405 కాగా, 97 శాతం హాజరైనట్లు ఆయన తెలిపారు.



పెరిగిన పన్నులు.. పడకేసిన పనులు

- అభివృద్ధికి నోచుకోని విలీన గ్రామాలు..
- మధ్యలోనే ఆగిన పనులు




నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపల్‌లో విలీనమైన గ్రామాల పరిస్థితి ప్రస్తుతం అధ్వానంగా మారింది. 2013లో అప్పటి ఎమ్మెల్యే చెరుకు ముత్యంరెడ్డి మున్సిపాలిటీగా ఏర్పాటు చేసేందుకు దుబ్బాకను అనుకొని ఉన్న లచ్చపేట, దుంపలపల్లి, చేర్వాపూర్, మల్లాయిపల్లి, ధర్మాజీపేట, చెల్లాపూర్ గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేశారు. దీంతో దుబ్బాకను నగర పంచాయతీగా కూర్పు చేశారు. ఆ తర్వాత 2019లో మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేశారు. విలీనమైన ఈ పదేళ్లలో ఆయా గ్రామాల్లో "పన్నులు పెరిగాయే" తప్ప.. అభివృద్ధి పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. అసంపూర్తిగా ఉన్న కుల సంఘాల భవనాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, స్మశాన వాటికలతో విలీన గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గుంతలుగా అంతర్గత రోడ్లు..

విలీన గ్రామాలైన చేర్వాపూర్, లచ్చపేట, మల్లాయిపల్లి, ధర్మాజీపేటలకు రోడ్లు సరిగా లేవు. అందులోను అంతర్గత రోడ్లు సైతం సరిగా లేవు. పలుచోట్ల ధ్వంసమై గుంతలు ఏర్పడ్డాయి. ఏళ్ల తరబడి ఎలాంటి మరమ్మతులు చేపట్టకుండా అలాగే వదిలేశారు. అప్పటి ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్లు బిగించేందుకు మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో అంతర్గత రోడ్లను తవ్వింది. సీసీ రోడ్లను గల్లీల్లో ఇంకా గుంతల్ని సరిగా మరమ్మతులు చేయక అలాగే వదిలేశారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ అదే గ్రామాల్లో ప్రైవేటు వ్యక్తులకు చెందిన వెంచర్లకు మాత్రం ప్రభుత్వ నిధులతో రోడ్లు వేశారన్న ఆరోపణలు ఉన్నాయి. కేవలం మున్సిపల్ కేంద్రమైన దుబ్బాకలోని రూ.4 కోట్లు వెచ్చించి బీటీ రోడ్లు చేపట్టారని పలువురు ఆరోపిస్తున్నారు.

ఎలక్షన్లు వచ్చినప్పుడే శిలాఫలకాలు.. హడావిడి హామీలు..

ఎలక్షన్ల టైంలో మాత్రమే అనేక హామీలు ఇస్తూ.. ఓట్లు వేయించుకుంటున్నారని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు.విలీన గ్రామాలకు ఫండ్స్ సైతం అంతంత మాత్రమే కేటాయిస్తున్నారని పలువురు నాయకులు విమర్శిస్తున్నారు. ఎలక్షన్ల సమయంలోనే ఈ ఆరు విలీన గ్రామాల్లో పెద్ద ఎత్తున పలు అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేశారు. కొన్నిచోట్ల పనులు మొదలుపెట్టినా.. మధ్యలోనే ఆపేసి తర్వాత నిధులు లేవని చేతులు ఎత్తేసారు. విలీన గ్రామాల్లోని ఒకటైన లచ్చపేటలో స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ సమస్య ప్రధానమైనది. ఈ డంపింగ్ యార్డ్ నుంచి వెలువడుతున్న పొగ, దుర్వాసనతో డంపింగ్ యార్డ్ చుట్టుపక్కల రైతులు, లచ్చపేట, ధర్మాజీపేటలకు వెళ్లే ప్రయాణికులు నిత్యం అవస్థలు పడుతున్నారు. గ్రామస్తులు ఎంత మొత్తుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. అందులో మరొకటి లచ్చపేట స్మశాన వాటిక పనులను సగం వరకే ఆపేయడంతో..లచ్చపేటలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు, దహన సంస్కారాలు చేసేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అత్యధికం దుబ్బాక కే..!

మున్సిపల్ జీఓ ప్రకారం విలీన గ్రామాలకు వన్ బై థర్డ్ వంతున నిధుల కేటాయింపులు జరగాలి. వచ్చిన మొత్తం నిధుల్లో ముందుగా ఈ విలీన గ్రామాలకు వన్ బై థర్డ్ చొప్పున మంజూరు చేసి ఆ తర్వాతే మున్సిపల్ కేంద్రమైన దుబ్బాకకు ఖర్చు చేయాలి. కానీ పాలకవర్గం ఏర్పడ్డ (2020-25) ఐదేళ్లలో ఈ నిబంధన ఎక్కడ కూడా అమలు చేయలేదు. కేవలం దుబ్బాక పట్టణ కేంద్రంలోని కొన్ని వార్డులకే అధిక భాగం నిధులను ఖర్చు చేశారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. గ్రామస్థాయి పన్నులను ఏకంగా నాలుగు రెట్లు పెంచి వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

కుల సంఘాలకు నిలిచిన నిధులు..

విలీన గ్రామాల్లోని పలు వార్డుల్లో చేపట్టిన కుల సంఘ భవనాలకు నిధులు నిలిచిపోయాయి. మున్సిపల్ పరిధిలోని లచ్చపేట వార్డులో నాయి బ్రాహ్మణ, రజక, ఎస్సీ మాల, మాదిగ కుల సంఘాల పనులు అసంపూర్తిగానే నిలిచిపోయాయి. వెటర్నరీ శిక్షణ కేంద్రం భవనం, వార్డు కార్యాలయం పనులు ఇప్పటికీ చేపట్టడం లేదు.90 కే వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరి పెచ్చులూడిపోతున్నాయి. అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని విలీన గ్రామాల ప్రజలు కోరుతున్నారు. 1.నాయి బ్రాహ్మణ కుల సంఘం, 2. అసంపూర్తిగా స్మశాన వాటిక పనులు, 3.గుంతలు పడి ధ్వాంసమైన రోడ్లు, 4. పిల్లర్ల స్థాయిలోనే నిలిచిపోయిన వార్డు ఆఫీస్, 5. వెటర్నరీ శిక్షణ కేంద్రం.

ఎమ్మెల్సీ ఓటర్ స్లిప్పుల పంపిణీ

- రాయపోల్ తహసీల్దార్ దివ్య




నవతెలంగాణ-రాయపోల్

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకున్న ఎమ్మెల్సీ ఓటరులందరికి బీఎల్ఓల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరుగుతుందని రాయపోల్ తహసీల్దార్ దివ్య అన్నారు. మండల పరిధిలో ఓటర్ స్లిప్పులు ఆదివారం పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మెల్సీ ఓటర్ స్లిప్పులను బీఎల్వోలు పంపిణీ చేస్తున్నారన్నారు. మండల వ్యాప్తంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లు 506, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 19 మంది ఉన్నారు. ఫిబ్రవరి 27న ఉదయం 8:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యా య ఎమ్మెల్సీ ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకున్న ఓటర్లందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవలన్నారు.

వరుకోలు కళాధర్‌కు యూజీసీ నెట్-పీహెచ్డీ అర్హత

- రెగ్యులర్ విద్య ద్వారా బి.టెక్ పట్టాలు..!
- దూరవిద్య ద్వారా ఆర్ట్స్ యూజీలు, పీజీలు..!
- ఉన్నచోటు నుండే ఉత్తమ విద్యా ప్రయాణం
- విద్యార్థిలోకానికి హుస్నాబాద్ యువకుడి స్ఫూర్తిదాయక విజయం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సమాజ హిత పరిశోధన, అకాడెమిక్ రంగాల్లో అత్యున్నత అర్హతల్లో ఒకటైన యూజీసీ-నెట్ (యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్ష ఫలితా లు తాజాగా ఆదివారం విడుదలయ్యాయి. లక్షలాది మంది విద్యార్థులు ఈ పరీక్షలో పోటీ పడుతుంటే, అతికొద్దిమంది మాత్రమే విజయం సాధించి ఆయా శాస్త్రాల్లో 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' (పీహెచ్డీ) అర్హత పొందుతారు. ఈ కోవలో హుస్నాబాద్ పట్టణానికి చెందిన వరుకోలు కళాధర్ తన అసాధారణ విద్యాభ్యాసం, కృషి, పట్టుదలతో ఈ యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్-పీహెచ్డీ (యుజిసి నెట్-పిహెచ్డి) ద్వారా పీహెచ్డీ అర్హత సాధించారు. ఎటువంటి ట్యుటోరియల్స్ కోచింగ్ సెంటర్లకు వెళ్లకుండానే స్వతహాగా చదివి కళాధర్ సాధించిన విజయం ఓ ప్రత్యేకతను కలిగి ఉంది. కళాధర్, రెగ్యులర్ స్టడీస్‌లో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ (బీటెక్) తదితర టెక్నికల్ విద్యలు పూర్తి చేసి, దూరవిద్య ద్వారా పలు పీజీలలో ఒకటైన 'చరిత్ర విజ్ఞాన శాస్త్రం'లో పీజీ (ఎం.ఎ-హిస్టరీ) పూర్తిచేసి, ఇప్పుడు పీహెచ్డీ అర్హతను సాధించడం ప్రత్యేకతగా నిలుస్తోంది. పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు వరుకోలు కళాచందర్-దేవేంద్ర దంపతుల పెద్దకుమారుడైన సదరు కళాధర్‌కు విద్య పై మొదటి నుండి మక్కువ ఎక్కువ. కళాధర్ పొందిన ఈ అచీ వ్మెంట్‌పై తమతమ సహచర గణాలు, ఉపాధ్యాయ, రాజ కీయ, వ్యాపార వర్గాల గణాలు, హితులు, ప్రముఖులు, జర్న లిస్టులు, తెలిసిన వారంతా అభినందనలు తెలిపారు. ఈ ప్రేరణతో మరెందరో విద్యార్థులు తమ విద్యా ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆశిద్దాం.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- అటకెక్కిన 6 గ్యారంటీలు
- రేవంత్ మోసపూరిత మాటలతో పాలన
- కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు కష్టాలు
- మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని



నవతెలంగాణ-కొమురవెల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. అనంతరం స్థానిక గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేస్తూ చట్టం చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేవలం అసెంబ్లీలో తీర్మాణం చేసి ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తుందని, గతంలో కేసీఆర్ నాయకత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీర్మాణం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. మాకు ఇప్పుడు కావాల్సింది తీర్మాణం కాదు చట్టం చేయాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలల కాలంలో సీఎం రేవంత్ రెడ్డి మోసపూరిత మాటలతో పాలన కొనసాగిస్తున్నాడని, తెలిపారు. మెడిగడ్డ ప్రాజెక్టు కొంత కుంగితే కాంగ్రెస్ ప్రభుత్వం నానా హంగామా చేసిందని విమర్శించారు. ఇప్పుడు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోయిన ఘటనకు సీఎం రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెప్తారని, ఎవరిని బాధ్యులని చేస్తారని ప్రశ్నించారు. గొప్ప పుణ్యక్షేత్రం గా అభివృద్ధి చెందిన కొమురవెల్లి కి దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం కేసీఆర్ ప్రభుత్వం రైల్వే స్టేషన్‌ను మంజూరు చేయించిందని, కొమురవెల్లి లో రైల్వే హాల్టింగ్ కల్పించాలని కోరారు. పార్టీ మారిన ఏమ్మెల్యేల విషయంలో కోర్టు తీర్పు కోసం వేచి చూస్తున్నామని ఆ 10 స్థానాలలో ఉప ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

నిరుద్యోగ సమస్యల నిర్మూలనకు పోరాటం

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్.

నిరుద్యోగుల సమస్యల నిర్మూలనకు కృషి చేస్తామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో ముట్రాస్పల్లిలో సూర్య నమస్కారాల బృందం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమా లు చోటుకి ఆయన వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో అనేక సమస్యలపై ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డి స్పందించి చర్యలు తీసుకుంటారని తెలిపారు. మొదటి ప్రాధాన్య ఓటు నరేందర్ రెడ్డికు వెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ముత్రాజ్పల్లి భవనం వద్ద సూర్య నమస్కారాల బృందం ను కలవడంతో సూర్య నమస్కార బృందం అనేక సంస్యలను మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దుస్థితి తీసుకురావడంతో సానుకూలంగా స్పందించారు. ముట్రాజ్ పల్లి రోడ్డులో రోడ్డు మార్గంగా వీధిలైట్లు రావడం లేదని ఆయన దృష్టికి తీసుకుపోయారు. దీనిపై స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు రమేష్ గౌడ్, సూర్య నమస్కారాల బృందం సభ్యులు ఉన్నారు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




నవతెలంగాణ-చేర్యాల

వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకేచోట చదువుకు న్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో సెటిల్ అయ్యారు. వారే చేర్యాల పట్టణ కేంద్రం లోని పెద్దమ్మగడ్డ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు. పట్టణ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆది వారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆత్మీయ పల కరింపులు, ఆలింగ నాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసు కున్నారు. విద్యాబుద్ధులు నేర్పి న గురువులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి పాదా భివందనం చేశారు. నాటి రోజుల్లో తరగతి గదిలో జరిగిన మధుర జ్ఞాపకాల గురించి సరదాగా మాట్లా డుకున్నారు. డాన్స్‌లతో హెూ రేత్తిం చారు పూర్వ విద్యార్థులు వంగర వేణుగోపాల్, బుర గోని తిరుపతి గౌడ్, తాటికొండ పంచాక్షరి, ఎండీ. మునవర్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు :మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 ఏడాదిలో 10వ తరగతి చది విన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళ నాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 25 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. అనంతరం ఆటపాటలతో సందడి చేశారు.

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

- అమ్మ ఆదర్శ పథకం ద్వారా మౌలిక సదుపాయాలు



నవతెలంగాణ-గజ్వేల్

పది తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి 100 శాతం సాధించేందుకు దృష్టి సారించాం. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా మౌలిక సదుపాయాలను ప్రతి పాఠశాలలో సమకూర్చాం అనే విషయాలపై గజ్వేల్ మండల విద్యాధికారి ఎనుగందుల కృష్ణతో నవతెలంగాణ ముఖాముఖి.

నవతెలంగాణ: మండలంలో విద్యార్థుల సమస్యలు, చదువు పట్ల ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

ఎంఈఓ: గజ్వేల్ మండలంలో విద్యార్థుల సమస్యలు మౌలిక సదుపాయాల కల్పిస్తున్నాం. పది తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతున్నాం

నవతెలంగాణ: పదో తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు జరుగుతున్నాయా..?

ఎంఈఓ: పదో తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నాము. ఉదయం, సాయంత్రం ప్రత్యేక క్లాసులను ఏర్పాటు చేస్తున్నాము. జనవరి 18 నుంచి మార్చి 19 వరకు ప్రత్యేక స్టేషన్ ఏర్పాటు చేసాం. ఉదయం 8.15 నుంచి 9.15 వరకు కాగా సాయంత్రం 4.15 నుంచి 5.30 గంట ల వరకు ప్రత్యేక స్టేషన్ ఏర్పాటు చేస్తున్నమన్నారు. మంచి ఫలితాలు సాధించేందుకు శత ప్రయత్నం చేస్తున్నామన్నారు.

నవతెలంగాణ: మండలంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు..?

ఎంఈఓ: గజ్వేల్ మండలంలో 18, 771 మంది విద్యార్థులు ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో విద్యాబోధన చేస్తున్నారు. ఇందులో బాలురు 9,422 బాలికలు 9,349 మంది చదువుతున్నారు.

నవతెలంగాణ: మండలంలో ఎన్ని జిల్లా పరిషత్ పాఠశాలలున్నాయి. ఇతర పాఠశాలలు ఎన్ని..? విద్యార్థుల సంఖ్య ఎంత..?

ఎంఈఓ: మండలంలో మొత్తం 12 జిల్లా పరిషత్ పాఠశాలలు ఉండగా ప్రభుత్వ పాఠశాల 1, కేజీబీవీపీ ఒకటి, మోడల్ స్కూల్ 1 ఉన్నాయి. ఇందులో బాలురు 10వ తరగతి చెందినవారు 312 మంది ఉండగా బాలికలు 264 మంది ఉన్నారు. ఇందులో తెలుగు మీడియం చెందినవారు 12 మంది బాలురు, 16 మంది బాలికలు, ముగ్గురు ఉర్దూ మీడియం విద్యా బోధనకు వస్తున్నారు. కేజీబీవీ 38 బాలికలు, మోడల్ స్కూల్ నుంచి 99 బాలికలు ఉన్నారు.

నవతెలంగాణ: 10 తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్‌లో ఏమి ఇస్తున్నారు..?

ఎంఈఓ: పదో తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ సందర్భంగా ఉదయం సాయంత్రం ఆరు రకాల శనిగలు, పప్పు లు, మిల్స్ చాక్లెట్లు, న్యూట్రిన్స్ తదితర వాటి ని అందిస్తున్నాం. ఆరోగ్యం కరమైన ఫుడ్స్‌ను అందిస్తున్నాం.

నవతెలంగాణ: పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ ఎప్పుడు..?

ఎంఈఓ: పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహిస్తున్నాం. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే బోర్డు పరీక్షలకు సంసిద్ధం చేస్తున్నాం. మంచి ఫలితాల కోసం ప్రయత్నాలు చేస్తున్నాం.

నవతెలంగాణ: గత సంవత్సరం మండలంలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఎంత..?

ఎంఈఓ: గత సంవత్సరం మండలంలో శత శాతం కోసం ప్రయత్నం చేశామని చివరకు 97 శాతం విద్యార్థుల ను ఉత్తీర్ణులు చేసేందుకు అమౌంట్ కృషి చేశాం. ప్రస్తుతం ఉత్తీర్ణత శాతాన్ని శత శాతానికి చేరాలని ప్రయత్నం చేస్తున్నాం.

నవతెలంగాణ: మండలంలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించారా..?

ఎంఈఓ: గజ్వేల్ మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపా యాలు, అదనపు గదులు నిర్మాణంతోపాటు ఇతర విషయాలను అధికారులు దృష్టి తీసుకపోయాం అంటున్నారు. ఈ సంవత్సరం కూడా పూర్తి సమాచారాన్ని సేకరించి విద్యార్థుల విద్యా బోధనపై టార్గెట్ చేసుకొని మిగతావారు కూడా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తాం.. విద్యార్థులను మెరుగుగా తీర్చిదిద్దేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ప్రయత్నం చేస్తున్నారు.

నవతెలంగాణ: మండలంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థునీ విద్యార్థులకు సౌకర్యాలు ఉన్నాయా..?

ఎంఈఓ: మండలంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కావాల్సిన మౌలిక సదుపాయాలు మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సౌకర్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకు న్నాం. ప్రస్తుతం మండలంలో అమ్మ ఆదర్శ పథకం ద్వారా మౌలిక సదుపాయాల కావాల్సిన నిధులు మంజూరు చేయడంతో పనులు పూర్తి చేశాము.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 24 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

మాంస విక్రయదారులకు నోటీసులందజేత

-ప్రజారోగ్యం దృష్ట్యా పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ
-సమీకృత మార్కెటుకు తరలించుకోవాలని ఆదేశాలు
-3రోజుల వరకు గడువు.. ఉల్లంఘిస్తే తగిన చర్యలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో ఇష్టారీతిన సాగిస్తున్న మాంస విక్రయాలపై ఈ నెల 17న మురికి పక్కనే..మాంస విక్రయాలు శీర్షికతో నవతెలంగాణ దినపత్రిక కథనాన్ని ప్రచురించింది. సంబంధిత పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి నవతెలంగాణ కథనానికి స్పందించారు. మురికికాల్వలు, రోడ్లపై సాగిస్తున్న మాంసం విక్రయదారులకు గ్రామ పంచాయతీ సిబ్బంది ఆదివారం నోటిసులందజేశారు. నోటిసులందుకున్న మాంసం విక్రయదారులు రోడ్లపై ఏర్పాటుచేసిన తమతమ విక్రయ కేంద్రాలను 3 రోజుల్లో సమీకృత మార్కెటుకు తరలించుకోవాలని ఉల్లంఘించిన విక్రయదారులపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం(2018)ప్రకారం చట్టపరమైన చర్యలు చేపడుతామని పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి తెలిపారు.

పెళ్లింట విషాదం

-గుండెపోటుతో పెళ్లి కొడుకు తండ్రి మృతి


ఫైల్

నవతెలంగాణ-దుబ్బాక

మరి కొన్ని గంటల్లోనే కుమారుని పెళ్లి, అందరూ పెళ్లి సంబరాల్లో ఉన్న సమయంలో పెళ్ళికొడుకు తండ్రి మృతి చెందడంతో ఆ ఇంట్లో విషాదం నెలకొంది. ఈ ఘటన సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం తెల్లవారు జామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు. దుబ్బాక మండలం రామక్కపేటకు చెందిన రిటైర్డ్ ఆర్టీసీ మెకానిక్ రాగుల సత్యనారాయణ గౌడ్ (60) పెద్ద కుమారుడు శ్రీనివాస్ వివాహం రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లికి చెందిన నాగపురి మహేష్ గౌడ్ కుమార్తె భావనతో నిశ్చయమైంది. ఈనెల 23న దుబ్బాకలో వివాహం జరుగనుండగా..పెళ్ళికొడుకు తండ్రి సత్యనారాయణ గౌడ్ అదేరోజు తెల్లవారుజామున సిద్దిపేటలోని తన స్వగృహంలో గుండెపోటుతో మృతి చెందాడు. ఇరు కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య జయ, చిన్న కుమారుడు సాయి ఉన్నారు.

బాధిత కుటుంబానికి బాల్యమిత్రుల చేయూత



నవతెలంగాణ-దుబ్బాక

పదో తరగతి వరకు తమతో కలిసి చదువుకున్న మిత్రుడు అనారోగ్యంతో మృతి చెందడంతో 1995- 96 బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్‌కు చెందిన సర్వయ్యగారి శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో మృతిచెందగా.. ఆదివారం బాల్యమిత్రులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.27 వేలను ఆర్థిక చేయూతగా అందించారు. ర్యాకం శ్రీరాములు,కరిపె బిక్షపతి,పెంటి మహేందర్ వెంకట్ రెడ్డి,వనమ ప్రవీణ్,ఆర్.నర్సింలు పలువురున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి భారీ విజయం ఖాయం

-చిన్నకోడూరు కాంగ్రెస్ మండలాధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



నవతెలంగాణ-సిద్ధిపేట

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విధా నం, నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి, ఆరు గ్యారంటీలే కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపిస్తాయనీ చిన్నకోడూరు కాంగ్రెస్ మండలా ధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండలం పరిధిలోనీ అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా హాజరైన సిద్దిపేట కౌన్సిలర్ సాకి ఆనంద్, జిల్లా ప్రధానకార్యదర్శి షాబోద్దీన్ తో కలిసి ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. పేదల సమస్యలు తెలిసిన నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్షరం, రాజు, రాజేష్, భూపతి రెడ్డి, రాజు, జయంత్, గణేష్, అజయ్, వినోద్ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల పరీక్షలు ప్రశాంతం



నవతెలంగాణ-తొగుట

బాక్ లాక్ సీట్లకు అడ్మిషన్ పొందుటకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముసిందని తొగుట రాంపూర్ టీజీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ జెసి బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ అజ్మత్ బేగం తెలిపారు. ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ గురుకుల పాఠశాలలో 5 వ తరగతి, 6వ, 7వ, 8వ, 9వ తరగతిలో గల బాక్ లాక్ సీట్లకు అడ్మిషన్ పొందుటకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష ని నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 370 విద్యార్థులకు 359 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని అన్నారు. 11 గైర్హాజరు అయ్యారని (97శాతం) హాజరైనట్లు పేర్కొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

తాజా మాజీ సర్పంచ్ కుమారుని వివాహ వేడుక లో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదించారు. ఆదివారం మల్లన్న సాగర్ ముంపు గ్రామం ఆర్అండ్ ఆర్ కాలని ఏటి గడ్డ కిష్టాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ దామరంచ లత-ప్రతాప్ రెడ్డి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ కొంపల్లిలోని దేవ రయాంజాల్ ఎస్‌విఆర్. కన్వెన్షన్ హాల్‌లో వివాహం జరిగింది. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీని పరామర్శించిన ఎంపీ



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, తల్లి గిరి మధురమ్మ ఇటీవల మృతి చెందడంతో మృతురాలి దశదినకర్మకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణలు హాజరై మధురమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొండల్ రెడ్డిని పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు కమలాకర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెయింట్ ఆంథోనీస్ రజతోత్సవ ముగింపు వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలో గల శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో 25 వసంతాల రజతోత్సవ ముగింపు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల స్వాగత నృత్యం గీతంతో కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణ భాగవతుల, సుధీర్ ఖాన్ హాజరై మాట్లాడారు. విద్యయొక్క గొప్పదనాన్ని సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల అధినేత ఈ.సాల్మోన్ రెడ్డి, డైరెక్టర్ ఈ.విజయ కుమార్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. 'శోధించు సాధించు' అనే అంశంపై విద్యార్థులు చక్కటి సందేశాత్మక స్కిట్ చేసి.. విద్యార్థులు తమ జీవితంలో ఎలా ఉండి ఎలా ఎదగాలో కళ్ళకు కట్టినట్లు చూపించారు. వివిధ రకాల డ్యాన్సులు జీవిత కథ అందరి మనసులనూ ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. సెయింట్ ఆంథోనీస్ పాఠశాల ప్రారంభం నుండి 25 సంవత్సరాలు వరకు సేవలందిస్తున్న ప్రతి ఒక్కరికీ సర్వీస్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్, ప్రధానోపాధ్యా యురాలు ఈ.అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేటి వ్ హెడ్ ఈ.జయబాలరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ యల్.ప్రదీప్ కుమార్, సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈ.జ్యోతి రెడ్డి, ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లన్న నామస్మరణంతో మారుమోగిన ఆలయం

నవతెలంగాణ-కొమురవెల్లి

మమ్మీలు మల్లన్న కాపాడు మల్లన్న అంటు కొమురవెల్లి మల్లన్నను భక్తులు దర్శించుకొని తరించారు. ఆదివారం కొమురవెల్లి మల్లన్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో ఆరో వారనికి భక్తులు భారీగా తరలివచ్చారు. మల్లన్న నామస్మరణంతో ఆలయప్రాంగాణాలు మారుమోగాయి. శనివారం అర్ధరాత్రి నుంచి తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ ఆలయ అధికారులు తెలిపారు. ఆలయప్రాంగణంలోని గంగరేణి చెట్టు రాజగోపురం, రాతిగీరలు, కోడెల స్తంబం తోట బావి, ఎల్లమ్మ కమాన్ బస్టాండ్ ప్రాంగణం. సినిమా టాకిస్ ప్రాంగణం, రాంసాగర్ రోడ్డులోని కుర్మసంఘం వరకు, పెద్దమ్మ ఆలయ ప్రాంగణాలు, మల్లన్న చెరువు పార్కింగ్ స్థలం, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న ఖాళీ స్థలం భక్తుల విడిదితో పూర్తిగా నిండిపోయాయి. భక్తులకు కావల్సిన ఏర్పాట్లను ఆలయ ఈవో రామాంజనేయులు, అధికారులు, పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండ పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేవారు.

సీసీఐ అవినీతిలో.. ఎవరి వాటా ఎంత..?



- సెకండ్ క్వాలిటీ పత్తి నెంబర్ వన్‌గా..!
- ఫోర్జరి సంతకాలతో 18 టోకెన్‌లు జారీ
- సాగు చేయని రైతుల పేర్లతో పత్తి విక్రయాలు
- అవినీతి జరిగింది నిజమే.. విచారణలో తేలిన వైనం
- పైరవీలతో చర్యలు లేకుండా ప్రయత్నం
- అవినీతి పాల్పడిన ఏఓపై చర్యలేవి..?

రైతులు పండించిన పత్తి పంటకు గిట్టుబాట ధర కల్గించి, పెట్టిన పెట్టుబడికి అధనంగా లాభం చేకూర్చాలనే ఉద్దేశ్యంతో, పత్తి కొనుగోలులో ఎలాంటి అవతవకలకు అవినీతికి తావు లేకుండా, రైతులు మోసపోకుండా, తను పండించిన పంటకు తగిన మద్దతు ధరతో రైతు అమ్ముకొవాలని దృఢ నిశ్చయంతో ప్రభుత్వం సీసీఐ కేంద్రాలు ప్రారంభించింది. సదుద్దేశ్యంతో ప్రారంభించన సీసీఐ కేంద్రాల్లో అవినీతి మడకలు కనబడటం ఆందోళన కల్గిస్తున్న విషయం. ఈ అవినీతిలో అధికారల పాత్ర ఎంత వరకు..? లేక రాజకీయ నాయకుల ప్రోత్సహంతో ఎంత వరకు..? ఈ అవినీతి జిల్లాలోని హుస్నాబాద్ పరిధిలోని సీసీఐ కేంద్రాల్లో జరిగిన అవినీతి బట్టబయలైది. అవినీతిలో ఎవరి వాటా ఎంత అని..? అవినీతికి పాల్పడిన అధికారిపై ఏలాం టి చర్యలు తీసుకున్నారు..? రైతులకు ఏలాంటి మేలులు చేశారు అనే ఆలోచనలతో పట్టణంలో ప్రజలు చర్చోపాచర్చలు..

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ పరిధిలోని సీసీఐ కేంద్రాల్లో పత్తి అక్రమ విక్రియాలపై వెలుగు చూసిన అవినీతి బట్టబయలైంది. హుస్నాబాద్ మండల వ్యవసాయ అధికారి స్వయంగా ఫోర్జరీ సంతకాలు చేసి పత్తిని సాగు చేయని రైతుల పేర్లతో సీసీఐకి పత్తి టోకెన్‌లు అప్పగించి లక్షలాది రూపాయలను అవినీతికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. హుస్నాబాద్‌లో ఫోర్జరీ సంతకాలతో సీసీఐలో విక్రయాలు చేసినట్లు తేలింది. సీసీఐలో జరిగిన కోటి రూపాయల అవినీతిలో ఏవరి వాట ఎంతో తేలాల్సి ఉంది. ఫోర్జరీ సంతకాలతో హుస్నాబాద్ ఏవో అవినీతి పాల్పడినట్లు పత్రికల్లో రావడంతో జిల్లా అధికారి రాధిక , మార్కెటింగ్ అధికారులు ఇటీవల విచారణ జరిపారు. మీర్జాపూర్, మహమ్మదాపూర్, హుస్నాబాద్‌లో రైతులను విచారించారు. మూడు క్లస్టర్ పరిధిలో 18 రైతులు, 947 క్వింటాళ్లు అక్రమంగా సీసీఐకి పత్తి అమ్మినట్లు గుర్తించారు. సీసీఐలో పత్తికి మద్దతు ధర రూ. 7000 నుంచి రూ 7450 వరకు మద్దతు ధర ఉంది. బహిరంగ మార్కెట్ లో రూ. 6500లకు కొనుగోలు చేస్తున్నారు. సెకండ్ క్వాలిటీ రూ. 5000 నుంచి రూ. 6000 వరకు కొనుగోలు చేశారు. డిసెంబర్ , జనవరిలో వచ్చిన సెకండ్ క్వాలిటీ పత్తిని సీసీఐలో నెంబర్ వన్ పత్తిగా అమ్మేందుకు ఏట మిల్లుల యజమానులతో కుమ్మక్కయ్యారు. దీంతో ఒక్కో క్వింటాలకు రూ.1000 నుంచి 1500 వరకు కలిసొస్తుంది. దీంతో లక్షల రూపాయల అవినీతి సొమ్ము కాజేసేందుకు కుట్ర పన్నారు.

అసలు కుట్రదారలేవరు..? ఏఓపై చర్యలు ఏవి..?

సీసీఐలో పెద్ద ఎత్తున అవినీతికి తెర లేపిన ఏవో వెనుక అసలు కుట్ర దారులు ఎవరనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ ఏడాది లోనే అవినీతి జరిగిందా లేదా ఎన్ని సంవత్సరాలుగా ఈ తతంగం నడుస్తుందని వివిధ పార్టీల నాయకుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సీసీఐలో అవినీతి జరిగినట్లు గుర్తించిన సంబంధిత అధికారులు ఏవో పై చర్యలు చేపట్టలేదు. ఏఈఓల సంతకాల ఫోర్జరీ చేసిన ఏఓను ఇప్పటివరకు సస్పెండ్ చేయకపోవడంలో అంతర్యమేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. వేలాది క్వింటాళ్ల పత్తి అవినీతి జరిగిన స్కాంలో ఎవరి వాటా ఎంత అని చర్చనీయాంశమైంది. సంఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఆరా తీసినట్లు తెలిసింది. స్థానికంగా ఉన్న నాయకులు అధికారులు కొందరు ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా ఉండేందుకు చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిసింది. అవినీతి పాల్పడిన అధికారి కొందరి ప్రజా ప్రతినిధుల వద్దకు వెళ్లి పైరవీలు చేసి తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

ఆందోదళనలకు సిద్ధం..

ఇప్పటికైనా అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోకుంటే రైతుల ఆధ్వర్యంలో ఆందోళనలు చేసేందుకు పలు రైతు సంఘాలు పార్టీలు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. హుస్నాబాద్ సీసీఐలోనే అవినీతి జరిగిందా లేకుంటే జిల్లాలోని అన్ని సీసీఐ కేంద్రాలలో ఇదే తిరున జరుగుతుందా అని చర్చించుకుంటున్నారు.



ఫోర్జరీ చేసింది నిజమే.. విచారణలో తేలింది

హుస్నాబాద్ వ్యవసాయ అధికారి ఏఓల సంతకాలను పోకిరి చేసింది నిజమే అని తేలింది. మూడు క్లస్టర్ పరిధిలో 18 టోకెన్లు జారీ చేశారు. గ్రామాలకు వెళ్లి రైతులను విచారించాం. వరి పంట వేసిన రైతులకు పత్తివేసినట్లు ధ్రువీకరించారు. మీర్జాపూర్, హుస్నాబాద్, మహమ్మదా పూర్‌లో 947 క్వింటాళ్ల పత్తిని అమ్మినట్లు తేలింది. జిల్లా అధికారికి విచారణ చేసిన నివేదిక అందించాం. చర్యలు తీసుకోవాల్సింది ఉన్నతాధికారులే..

-హుస్నాబాద్ ఏడీఏ శ్రీనివాస్

అవినీతి ఏవోను ఎందుకు సస్పెండ్ చేయలేదు



పత్తి పంట సాగు చేయకున్నా చేసినట్లుగా మిర్జాపూర్, మహమ్మదాపూర్, హుస్నాబాద్ క్లస్టర్ పరిధిలోని గ్రామాలలో ఏఈఓల ప్రమేయం లేకుండా వారి సంతకాలను ఫోర్జరీ చేసి దళారులు, వ్యాపారులతో కుమ్మక్కైన హుస్నాబాద్ ఏవోను ఎందుకు సస్పెండ్ చేయాలేదు. జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి ఆయా గ్రామాల్లో విచారణ జరిపారు. విచారణలో సైతం ఫోర్జరీ జరిగినట్టు అధికారులు తెలిపారు. విచారణలో తేలినప్పటికీ ఏవోను సస్పెండ్ చేయక పోవడం అనుమానాలకు దారితీస్తున్నాయి. కొంతమంది అధికార పార్టీ నేతలు తప్పు చేసిన అధికారులతోటి కుమ్మక్కై వారిని రక్షించే ప్రయత్నం చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా సీసీఐలో జరిగిన పత్తి కొనుగోలు లో అవకతవకల మీద పూర్తిస్థాయిలో విజిలెన్స్ విచారణ జరిపించి బాధ్యుల పైన చర్యలు తీసుకోవాలి

-జి శివరాజ్ సీపీఐ(ఎం) నాయకులు

తపాస్ పల్లి జలాలతో వెంటనే చేర్యాల చెరువులు నింపాలి

నవతెలంగాణ-చేర్యాల

తపాస్ పల్లి జలాలతో వెంటనే చేర్యాల ప్రాంత చెరువులు నింపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వేసిన పంటలకు నీరు లేక పంటలు ఎండిపోతుంటే రైతులు కన్నీరు కారుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. చేర్యాల ప్రాంతానికి తపాస్ పల్లి రిజర్వాయర్ ఉన్నా ఈ ప్రాంత చెరువుల నింపకుండా ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తున్నారని ఆరోపించారు. తపాస్ పల్లి రిజర్వాయర్ కోసం ఈ ప్రాంత రైతులు విలువైన భూమిని కోల్పోయి అప్పటి ప్రభుత్వం రిజర్వాయర్ కోసం సేకరించిన భూమికి ధర తక్కువగా చెల్లించినా ఊరుకోవడానికి కారణం ఈ ప్రాంత రైతులు బాగుపడతారని, ప్రస్తుతం ఎండ తీవ్రత అధికం కాకముందే చెరువులు, బోరుబావులు ఎన్నడూ లేని విధంగా అడుగంటి పోవడం రిజర్వాయర్ నుండి ఈ సంవత్సరం చెరువులలోకి నీటిని విడుదల చేయకపో వడంతో గ్రౌండ్ వాటర్ రోజు రోజుకి అడుగంటి చెరువులు బీటలు వారుతున్నాయని, తక్షణమే బొమ్మకూర్ డ్యాం నుంచి తపాస్ పల్లి రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేసి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రాంత రైతులను ఏకం చేసి సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు ఈరి భూమయ్య, గూడెపు సుదర్శన్, సిద్దిరాం భద్రయ్య, గజ్జల సురేందర్, రఘు, నర్సయ్య పాల్గొన్నారు.



పట్టపగలు కూడా వెలుగుతున్న వీధిలైట్లు

- పట్టించుకోని ప్రత్యేక, విద్యుత్ అధికారులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఉదయం, రాత్రి అనే తేడా లేకుండా ప్రతిరోజు వీధిలైట్లు వెలుగుతూనే ఉన్నాయి. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో గత కొన్ని రోజులుగా వీధిలైట్లు రాత్రింబవళ్లు వెలుగుతూనే ఉన్నాయి. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం మూలంగా విద్యుత్తును నిరుపయోగ చేస్తున్నాం ని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు చూసి చూడనట్టు వ్యవరించడంతో గ్రామస్తులు పట్టపగలు వెలుగుతున్న లైట్లు ఆపేయాలని కోరుతున్నారు. ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వీధిలైట్లు పగలు రాకుండా చూడాలన్నారు. కొన్నిచోట్ల రాత్రిపూట పూర్తిగా చీకటి మయం కావడంతో అక్కడ వీధిలైట్లు ఇవ్వడంలో అధికారు లు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నట్లుగా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అధికారులు, విద్యుత్ అధికారులు పట్టించుకో కపోవడం గ్రామంలో సోషనీయంగా మారిందని అంటున్నారు. ఉన్నత అధికారులు చొరవ తీసుకొని వెంటనే విద్యుత్ ను దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సమాజానికి పద్యం అవసరం

- మహ్మద్ షరీఫ్ నీరాజనం పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-సిద్ధిపేట

పద్య సాహిత్యం సమాజానికి ఎంతో అవసరమని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు మంత్రపురి నారాయణ అన్నారు. ఆదివారం తడ్కపల్లి ఆవాస విద్యాలయంలో ప్రముఖ కవి మహ్మద్ షరీఫ్ రచించిన నీరాజం పుస్తకావిష్కరణ, ప్రముఖ పద్య రచయిత నలవోలు నరసింహారెడ్డిచే పద్య కార్యశాల జరిగింది. మంత్రపురి నారాయణ మాట్లాడుతూ.. మహ్మద్ షరీఫ్ గ్రంథం నీరాజనం ఖండకావ్యంలోని 657 పద్యాలన్ని చదువదగినవని, సమాజంలోని రుగ్మతలు రూపు మాపేలా రచనలు ఉండాల న్నారు. సాహిత్యం పట్ల విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. కథాశిల్పి ఐతా చంద్రయ్య మాట్లాడుతూ.. పద్యం అజరామరం పద్యం ఎల్లకాలం నిలుస్తుందన్నారు. షరీఫ్ నీరాజనం శతకంలో దేశభక్తితో పాటు ప్రాస యతులతో అలంకార శైలి గొప్పగా ఉందన్నారు. ఆవాస విద్యాలయం ప్రధానాచార్యులు మద్దుల నవీన్, సాహిత్య రంజని సంగారెడ్డి అధ్యక్షులు పెంటారెడ్డి, కవులు ఎన్నవెళ్ళి రాజమౌళి, ఉండ్రాళ్ళ రాజేశం, వరుకోలు లక్ష్మయ్య, సింగీతం నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

నిధులు దుర్వినియోగం కాకుండా చూడడమే సీసీఆర్ లక్ష్యం

- ఆర్‌టీఐ యాక్టు ప్రకారమే రికార్డుల పరిశీలన


ఫైల్

నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, నిధులు, దుర్వినియోగం కాకుండా చూడడమే సీసీఆర్ లక్ష్యమని సీసీఆర్ బృందం ప్రతినిధులు తెలిపారు. పేద ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాల్సిన అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడితే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారిపై చర్యలు తీసుకునే విధంగా చూడడమే తమ లక్ష్యమన్నారు. గతంలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామపంచాయతీలో జనరల్ నిధులలో దుర్వినియోగం అవుతున్నాయని గ్రామ ప్రజలు కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ (సిసిఆర్) దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రకారం జిల్లా కలెక్టర్‌కు గ్రామపంచాయతీ రికార్డుల పరిశీలన కొరకు సిసిఆర్ సంస్థ తరఫున దరఖాస్తు చేశారు. గ్రామపంచాయతీ రికార్డుల తనిఖీకి కలెక్టర్ అనుమతి ఇవ్వడంతో సీసీఆర్ ప్రతినిధిలు సోల్కంపల్లి ప్రభు, ఎండి.అహ్మద్, సాయిలు, చరణ్ కాంత్, రత్నాకర్, చంద్రకాంత్, అశోక్ కుమార్ కాకర్ల, సుందరాంగుడు, మణికంఠ, అశోక్, రాము, మైపాల్, సుభాష్‌లు పంచాయతీల రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీలో నిధులు దుర్వినియోగమైనట్లు గుర్తించి పూర్తి ఆధారాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అధికారులు విడతల వారీగా రికార్డులను పరిశీలించి నిధులు దుర్వినిగమైనట్లు గుర్తించి పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేశారు.

గజ్వేల్ ఐసీఐసీఐ బ్యాంకులో షార్ట్ సర్క్యూట్

- ఏసీ సెక్షన్లో షార్ట్ సర్క్యూట్
- అప్రమత్తమైన ఫైర్ ఇంజన్‌తో ఆస్తి నష్టానికి బ్రేక్





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ ఐసీఐసీఐ బ్యాంకు సెంట్రల్ ఏసి సెక్షన్‌లో మంటలు చెలరేగాయి. ఆదివారం గజ్వేల్ పట్టణంలో ఉన్న ఐసీఐసీఐబ్యాంకులో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. బ్యాంకు బిల్డింగ్ నుంచి దట్టమైన పొగలు బయటకు రావడం స్థానికులు గమనించారు. ఆదివారం కావడంతో బ్యాంకుకు అన్ని డోర్లు క్లోజ్ చేసి తాళాలు వేసి ఉన్నాయి. ఆ సమయంలో పొగలు రావడం చూసిన స్థానికులు ఏం జరుగుతుందోనని ఆశ్చర్యం గురయ్యారు. ఏదో ప్రమాదం జరుగుతుందని గమనించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. అంతకుముందు కూతవేటు దూరంలో ఉన్న ఫైర్ ఇంజన్ స్టేషన్ కు సమాచారం ఇచ్చి, అలర్ట్ చేశారు. వెంటనే స్పందించిన ఫైర్ ఇంజన్ సిబ్బంది బ్యాంకు వద్దకు వచ్చి తాళాలు బ్రేక్ చేసి లోపలికి వెళ్లి చూశారు. అప్పటికే ఏసీ సెక్షన్ మొత్తం షార్ట్ సర్క్యూట్తో బూడిదై ఉంది. దట్టమైన పొగ బ్యాంకు మొత్తం వ్యాపించి ఉంది. సిబ్బంది అప్రమత్తమై పొగ, మంటలను ఆర్పేశారు. బ్యాంకు మేనేజర్ కు సమాచారం అందించడంతో హుటా హుటిన బ్యాంకు సిబ్బంది గజ్వేల్ చేరుకున్నారు. ఎలాంటి ఆస్తి నష్టం కాలేదన్న సమాచారం ఉంది. బ్యాంక్ సీలింగ్, ఫర్నిచర్, ప్రమాదంలో దగ్ధమయ్యాయి .కాగా స్థానిక సీఐ బి సైదా ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం ఎలా జరిగిందని పోలీస్ సిబ్బంది ఆరా తీశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి

- కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చిరెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం సిద్ధిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు దుర్గయ్య, మాజీ సర్పంచ్ దేవేందర్ రెడ్డి, కొడాలి మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రూరల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి
- నర్మెట ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న డీఈవో
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



నవతెలంగాణ-నంగునూరు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి నంగునూరు మండలం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అధ్యక్షతన జరిగిన 70 వార్షికోత్సవానికి జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్య చదివిన ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే మానసిక స్థైర్యాన్ని కల్గి ఉంటారని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ.. తమ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి అన్ని రంగాలలో ముందుండాలనే సంకల్పంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు దాతల సహకారంతో నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ మంకాల జ్యోతి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు ఎ.సత్యనారాయణ, జి.గణపతి, వి.ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆధిపత్య, ఆత్మ గౌరవం కులాలకు మధ్య ఎమ్మెల్సీ ఎన్నికలు



నవతెలంగాణ-సిద్ధిపేట

ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ఆధిపత్య కులాలకు, ఆత్మ గౌరవం కులాలకు మధ్య జరుగుతున్నాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నవీన్ గౌడ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 22 జిల్లాల్లో జరిగే ఈ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తును మార్చబోతున్నాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి, వారిని గెలిపించాలని పిలుపునిచ్చారు. బీసీ అభ్యర్థులైన ప్రసన్న హరికృష్ణ, మల్కా కొమురయ్యలకు బీసీ సంక్షేమ సంఘం పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. జనాభాలో 9 శాతం మాత్రమే ఉన్న రెడ్డిలకు, 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మినార్టీలకు మధ్య జరుగుతున్న ఎన్నికల్లో బీసీలను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకు లు భార్గవ్, శ్రీనివాస్, ప్రవీణ్, సంజయ్ పాల్గొన్నారు.